రిపోర్టర్లు కావలెను
తొలి సమయం
తెలుగులో రాయగల సమర్థత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు.
తెలుగు రాష్ట్రాలలో సంచలనాలు సృష్టిస్తున్న 'తొలి సమయం' మీకు సరైన వేదిక.. అన్ని జిల్లాల, మండలాల మరియు నియోజకవర్గాల పరిధిలో పనిచేసేందుకు అవకాశం కల్పింస్తోంది. రిపోర్టర్లు కావాలి.
ఇంకెందుకు ఆలస్యం...
9000689544, 7569944360 నంబర్లకు వాట్సాప్‌లో మీ బయోడేటాను పంపండి.

దిన పత్రిక
# తొలి సమయం
వాస్తవమే గమ్యం! గమనం!!
సంపుటి : 02 సంచిక : 210 బుధవారం 06-08-2025 ఎడిటర్ వేముల అయోధ్య రాములు పేజీలు : 6 వెల : 5/-

## 172 దేశాల పౌరులకు భారత ఈ-వీసా సౌకర్యం...

2లో



- భారత్‌కు రాక సులభతరం.. 172 దేశాలకు విస్తరించిన ఈ-వీసా సౌకర్యం
- మొత్తం 13 వేర్వేరు విభాగాల్లో ఈ-వీసాలు జారీ
- 32 విమానాశ్రయాలు, 6 ఓడరేవుల ద్వారా దేశంలోకి ప్రవేశానికి అనుమతి
- ఏప్రిల్-జూన్ మధ్య టూరిస్ట్ వీసా ఫీజుపై ప్రత్యేక రాయితీ
- పర్యాటకం, వ్యాపారాన్ని ప్రోత్సహించడమే ప్రభుత్వ లక్ష్యం

లోక్‌సభకు తెలిపిన కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్



2లో

### న్యాయ వ్యవస్థను అవమానిస్తారా?..
## హరీష్ పై మంత్రి ఉత్తమ్ ఫైర్

- నాలుగు కోట్ల ప్రజలకు క్షమాపణలు చెప్పండి
- మోసగాళ్లకు మాట్లాడే నైతిక హక్కు లేదు
- నిజం చెప్పకుండా డూప్ ప్రెజెంటేషన్ మరో సారి ఇచ్చారు
- నిజాలు నిగ్గుతేలిస్తే అది రాజకీయ కక్ష సాధింపా?
- తెలంగాణ ప్రజలను ఇంకెన్ని సార్లు మోసం చేస్తారు
- హరీష్ మాటలపై మండిపడ్డ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

# ఇవిఎంలు వద్దు.. బ్యాలెట్ పేపరే బెస్ట్

- బీహార్ ఎన్నికల నుంచే వాడాలి
- ఎన్నికల హామీలను అమలు చేయని పార్టీలపై చర్యలు తీసుకోవాలి
- ఎన్నికల సంఘానికి బిఆర్ఎస్ నేతల విజ్ఞప్తి
- ఢిల్లీలో కేంద్ర ఎన్నికల సంఘం అధికారులతో కెటిఆర్ సారథ్యంలోని ప్రతినిధుల బృందం భేటీ
- కాళేశ్వరం నివేదిక మొత్తం గ్యాసే
- మైకులు కట్ చేయకుండా మాట్లాడనిస్తే అసెంబ్లీలో కాంగ్రెస్‌ను ఫుట్‌బాల్ ఆడుకుంటాం
- ఇసితో భేటీ అనంతరం కెటిఆర్

హైదరాబాద్ : బ్యాలెట్ పద్ధతిలోనే అన్ని ఎన్నికలను నిర్వహించాలని భారత ఎన్నికల కమిషన్‌ను కోరామని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ చెప్పారు. అభివృద్ధి చెందిన ఎన్నో దేశాలు ఇవిఎంల పనితీరుపై అనుమానాలు వ్యక్తం చేసి తిరిగి పేపర్ బ్యాలెట్‌తోనే ఎన్నికలు నిర్వహిస్తున్న సంగతిని గుర్తు చేశామన్నారు. అమెరికా, యుకె, జర్మనీ, ఇటలీతో పాటు ఇంకా చాలా దేశాలు ఇవిఎంలతో కొన్ని ప్రయోగాలు చేసి, ఆ తరువాత ప్రజలకు అనుమానాలు రావడంతో ఓటింగ్ మెషిన్లను వద్దనుకుని తిరిగి పేపర్ బ్యాలెట్‌కే వెళ్లాయని తెలిపారు. నవంబర్‌లో జరిగే బీహార్ ఎన్నికలతోనే పేపర్ బ్యాలెట్‌ను ప్రవేశపెట్టి, ఆ తర్వాత వచ్చే పార్లమెంట్ సాధారణ ఎన్నికలను కచ్చితంగా పేపర్ బ్యాలెట్‌తో నిర్వహించాలని నిర్వహించాలని ఇసిఐకి స్పష్టం చేశామన్నారు. ఢిల్లీలో భారత ఎన్నికల కమిషన్ నిర్వహించిన సమావేశానికి బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ నేతృత్వంలో ప్రతినిధి బృందం హాజరైంది. ఈ సమావేశంలో కెటిఆర్‌తో పాటు రాజ్యసభ సభ్యులు కె.ఆర్ సురేష్ రెడ్డి, వద్దిరాజు రవిచంద్ర, మాజీ ఎంపీలు బోయినపల్లి వినోద్ కుమార్, బాల్క సుమన్ పాల్గొన్నారు.




అనంతరం ఢిల్లీలో కెటిఆర్ మీడియాతో మాట్లాడుతూ, ఎన్నికల సంస్కరణలు, ప్రతిపాదనలు, ప్రవర్తనా నియమావళి సంబంధిత అంశాలపై చర్చించాలన్న భారత ఎన్నికల కమిషన్ ఆహ్వానం మేరకు వారితో సమావేశమయ్యామని చెప్పారు. బీహార్‌లో జరుగుతున్న ఓటర్ జాబితా సవరణ మీద వస్తున్న అనుమానాలు, దాదాపు 65 లక్షల ఓట్లు గల్లంతయ్యాయని, అక్కడి రాజకీయ పార్టీలు చేస్తున్న ఆందోళనపై ఎన్నికల కమిషన్‌తో మాట్లాడామని అన్నారు. చనిపోయిన వారి ఓట్లు, వలస కార్మికులు, స్పందించని వారి ఓట్లను తీసేశామని కమిషన్ చెప్పిందని అన్నారు. అన్ని రాజకీయ పార్టీలను విశ్వాసంలోకి తీసుకుని ఓటరు జాబితా సవరణ చేయాలని తాము చెప్పామని పేర్కొన్నారు. అర్హుడైన ఒక్క వ్యక్తికి కూడా ఓటు పోవద్దని కమిషన్‌కు తాము స్పష్టం చేశామని అన్నారు.

**కారును పోలిన గుర్తుల వల్లనే ఓటములు**

కారు గుర్తును పోలిన గుర్తులతో బిఆర్ఎస్‌కు జరుగుతున్న నష్టాన్ని వివరించి తక్షణమే వాటిని తొలగించాలని కోరినట్టు కెటిఆర్ తెలిపారు. 2019లో పార్లమెంట్ ఎన్నికల్లో భువనగిరి పార్లమెంటు స్థానంలో కారు గుర్తును పోలిన రోడ్ రోలర్ గుర్తు వల్ల అసలు ప్రచారమే చేయని ఇండిపెండెంట్ అభ్యర్థికి 27 వేల ఓట్లు వచ్చిన విషయాన్ని కమిషన్‌కు దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు. ఆ ఎన్నికలో కేవలం 5 వేల ఓట్ల తేడాతో బిఆర్ఎస్ ఓడిపోయిందని, అందుకు రోడ్ రోలర్ గుర్తు కారణమని గణాంకాలతో వివరించామన్నారు.

**వంద కోట్ల ఓటర్లు ఉన్న దేశంలో మిషన్‌లతో నష్టమే**

ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం భారతదేశం అని, 140 కోట్ల జనాభా కలిగిన భారతదేశంలో దాదాపు వంద కోట్ల ఓటర్లు మన దేశంలో ఉన్నారని కెటిఆర్ తెలిపారు. ఇలాంటి దేశంలో మిషన్‌లతో నష్టం జరుగుతుందని, తమ ఓటు అనుకున్న వ్యక్తికి పోవడం లేదని ప్రజలకు అనుమానాలు వస్తే

మిగతా 2లో

## బెంగాలీ భాషతో ఎవరూ ఆడుకోవద్దు: దీదీ



కామర్పుకుర్(పశ్చిమ బెంగాల్): 'ఎవరూ మా బెంగాలీ భాషతో ఆడుకోకూడదు, అవమానించకూడదు. బంగ్లా(బెంగాల్) లేకుండా భారత్ ఉంటుందా?' అని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ మంగళవారం అన్నారు. 'బెంగాలీ సాహితీవేత్తలు రబీంద్రనాథ్ టాగోర్ జాతీయ గీతాన్ని రాశారు. బంకీమ్ చంద్ర ఛటోపాధ్యాయ జాతీయ గేయాన్ని రాశారు' అని పేర్కొన్నారు. రామకృష్ణ పరమహంస అన్ని మతాలవారు, అందరూ సామరస్యంతో బతకాలని బోధించారన్నారు. హుగ్లీ జిల్లాలోని కమర్పుకూర్‌లో రామకృష్ణ మఠం, మిషన్ అతిథి గృహానికి శంకుస్థాపన చేసిన తర్వాత మమతా బెనర్జీ మాట్లాడుతూ 'నేను రామకృష్ణ పరమహంస బోధనలను నమ్ముతాను. అన్ని మతాలవారు సామరస్యంతో ఉండాలని ఆయన బోధించారు. మన మధ్య చీలికలు లేవు. ప్రతి ఒక్కరూ కలిసి

మిగతా 2లో



## ఉపాధి హామీ నిధులు పెంచండి.. కేంద్ర మంత్రికి మంత్రి సీతక్క విజ్ఞప్తి

హైదరాబాద్: రాష్ట్రానికి గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులను పెంచాలని పంచాయతీ, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి దనసరి సీతక్క కేంద్ర గ్రామీణాభివృద్ధి సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్‌ను కోరారు. మంత్రి సీతక్క ఢిల్లీలో కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ సహాయ మంత్రి పెమ్మ సాని చంద్రశేఖర్‌తో మంగళ వారం సమావేశమయ్యారు. మంత్రి పొన్నం ప్రభాకర్, గ్రేటర్ వరంగల్ మేయర్ గుండు సుధారాణి, ములుగు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పైడాకుల అశోక్‌తో కలసి ఆమె కేంద్ర మంత్రితో భేటీ అయ్యారు. గ్రామీణాభివృద్ధి శాఖకు సంబంధించిన పలు అంశాలపై చర్చించి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా


మిగతా 2లో

## నిజమైన భారతీయుడు ఎవరనేది మీరు నిర్ణయించలేరు.. సుప్రీంకు కూటమి నేతల కౌంటర్



న్యూఢిల్లీ: భారత్ జోడో యాత్ర సమయంలో దేశ సైన్యంపై అనుచిత వ్యాఖ్యల విషయంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని సుప్రీంకోర్టు సోమవారం మందలించిన విషయం తెలిసిందే. కాగా రాహుల్‌పై సుప్రీంకోర్టు చేసిన వ్యాఖ్యలు నిరాధారమైనవని, రాహుల్ వ్యాఖ్యలు సరైనవేనంటూ ప్రతిపక్ష ఇండియా కూటమిలోని పలు పార్టీలు అభిప్రాయపడ్డాయి. జాతీయ అంశాలను ప్రశ్నించే బాధ్యత రాజకీయ పార్టీలకు ఉంటుందని స్పష్టం చేశాయి. ఈ అంశంపై ఇండియా కూటమిలోని పలు పార్టీలకు చెందిన సభాపక్ష నేతలు మంగళవారం సమావేశమై చర్చించారు. 'రాజకీయ పార్టీల ప్రజాస్వామ్య హక్కులకు విరుద్ధంగా న్యాయస్థానం అసాధారణమైన వ్యాఖ్యలు చేసింది. దీన్ని అన్ని పార్టీల నేతలు అంగీకరించారు' అని కాంగ్రెస్ ఓ ప్రకటనలో తెలిపింది. రాజకీయ పార్టీలకు.. మరీ ముఖ్యంగా ప్రతిపక్ష నేతలకు జాతీయ సమస్యలపై ప్రశ్నించే బాధ్యత ఉంటుందని ఆ పార్టీ

మిగతా 2లో



## నివేషణ స్థలాల స్కామ్‌కు కేర్ అఫ్ అడ్రెస్స్‌గా నిలిచిన సాక్షి స్టాఫ్ రిపోర్టర్...

- సాక్షి పత్రిక ఇంఫ్లుయెన్సీ ని దుర్వినియోగం చేస్తూ తోటి జర్నలిస్ట్ ఆత్మ గౌరవాన్ని దెబ్బతీసాడని బాధిత జర్నలిస్ట్ ఆరోపణ..
- ప్రధాన పత్రిక జర్నలిస్టు పై చర్యలు తీసువడంలో ఆదికారుల తాత్సారం పై పలు అనుమానాలు..
- చీటింగ్ కేసు నమోదు చేయాలి

\- బాధిత జర్నలిస్ట్

2లో

## ట్రంప్ వార్నింగ్.. భారత్ కౌంటర్



రష్యా : రష్యా నుంచి చమురు కొనుగోళ్లు నిలిపివేయాలని.. లేదంటే అధిక సుంకాలు విధిస్తామంటూ భారత్‌కు అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ వార్నింగ్ ఇచ్చాడు. ఈ నేపథ్యంలో అమెరికాకు భారత్ కౌంటర్ ఇచ్చింది. రష్యా నుంచి దిగుమతుల విషయంలో అమెరికా,యూరోపియన్ యూనియన్‌లు ద్వంద్వ ప్రమాణాలు పాటిస్తున్నాయని భారత్ మండిపడి ంది. అణు పరిశ్రమకు అవసరమైన యురేనియం హెక్సా ఫ్లోరైడ్‌ను, విద్యుత్ వాహనాలు, ఎరువుల తయారీకి అవసరమైన పలేడియంను అమెరికా రష్యా నుంచి ఎందుకు దిగుమతి చేసుకుంటోందని ప్రశ్నించింది. రష్యా నుంచి మీరు దిగుమతులు చేసుకుంటే ఒప్పు, మేము దిగుమతి చేసుకుంటే తప్పా అంటూ నిలదీసింది. ఉక్రెయిన్ ఘర్షణల అనంతరం అంతర్జాతీయ విపణిలో తలెత్తిన పరిస్థితుల వల్లే దేశీయ ఇంధన అవసనాలను తీర్చుకోవడానికి రష్యా నుంచి చమురును దిగుమతి చేసుకొంటున్నామని భారత విదేశీ వ్యవహారాల శాఖ స్పష్టం చేసింది. తమ దేశ ప్రయోజనాల కోసం అవసరమైన చర్యలు తీసుకొంటామని భారత్ తేల్చి చెప్పింది.

## ఎన్‌హెచ్ 65 విస్తరణకు గడ్కరీ గ్రీన్‌సిగ్నల్

- మల్కాపూర్ నుంచి విజయవాడ వరకు ఆరు వరుసల రహదారి
- సర్వీస్ రోడ్డు నిర్మాణానికి అంగీకారం
- ప్రతిపాదనలు పంపిస్తే ఈ నెలలోనే అనుమతి



2

# ఇవిఎంలు వద్దు.. బ్యాలెట్ పేపరే బెస్ట్

అది ప్రజాస్వామ్యానికి చేటు అని పేర్కొన్నారు. అందుకే ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్లను పక్కనపెట్టి తిరిగి పేపర్ బ్యాలెట్ తీసుకోవాలని తమ పార్టీ తరపున కేంద్ర ఎన్నికల కమిషన్‌ను కోరామన్నారు.

**పార్టీలు ఇచ్చే అడ్డగోలు వాగ్దానాలపై ఇసిఐతో చర్చించాం**

ఎన్నికల్లో పార్టీలు ఇచ్చే హామీలు,అడ్డగోలు వాగ్దానాలపై కూడా ఎన్నికల కమిషన్‌తో చర్చించామని కెటిఆర్ తెలిపారు. తెలంగాణలో అధికారంలోకి రావాలనుకున్న కాంగ్రెస్ పార్టీ ప్రజలకు అరచేతిలో వైకుంఠం చూపించి 420 హామీలు ఇచ్చి, ఒక వేలంపాట లాగా నోటికొచ్చిన వాగ్దానాలు చేసి ప్రజలను మభ్యపెట్టి ఓట్లు సంపాదించిందని గుర్తు చేశారు. ఇప్పుడు అధికారంలోకి వచ్చాక ఎలా తప్పించుకుంటుందో ఎన్నికల సంఘానికి వివరించామని తెలిపారు. రాజకీయ పార్టీలు తమ మేనిఫెస్టోకి కట్టుబడి ఉండకపోతే వారిని శిక్షించే బాధ్యత, అధికారం ఎన్నికల కమిషన్‌కు ఉందని తెలిపారు. ఎన్నికల్లో ప్రజలను వంచించే ఏ పార్టీ అయినా మోసం చేస్తే వారి సభ్యత్వాన్ని రద్దు చేసి, ఎన్నికల్లో పాల్గొనడానికి వీలు లేకుండా అనర్హత వేటు వేయాలని ఎన్నికల కమిషన్‌కు విజ్ఞప్తి చేశామని తెలిపారు.

**దేశంలో ఎన్నికల సంస్కరణలు రావాలి**

భారతదేశంలో ఇంకా ఎన్నికల సంస్కరణలు రావాలని కెటిఆర్ ఆకాంక్షించారు. ఎన్నికల ఖర్చు విషయంలో, దొంగ హామీలు ఇచ్చి ప్రలోభ పెడుతున్న పార్టీల విషయంలో, ఇచ్చిన వాగ్ధానాలను అమలు చేయకుండా ప్రజలను వంచిస్తున్న పార్టీలు, నేతల విషయంలో కచ్చితంగా చర్యలు తీసుకోవాలని ఎన్నికల కమిషన్‌ను కోరామని తెలిపారు. చాలా విషయాలను తమ పార్టీ నుంచి రాతపూర్వకంగా సమర్పించామని చెప్పారు. ఎప్పటికప్పుడు తమకు ఫీడ్ బ్యాక్ ఇవ్వాలని కమిషన్ కోరిందని పేర్కొన్నారు.

**కాంగ్రెస్ నాటకాలను బిసిలు అర్థం చేసుకున్నారు**

బిసిలతో కాంగ్రెస్ పార్టీ క్రూరమైన పరిహాసం ఆడుతుందని శాసనసభలో బిల్లు పెట్టినప్పుడే తాము చెప్పామని కెటిఆర్ అన్నారు. 42 శాతం రిజర్వేషన్లు అని ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ డ్రామా చేస్తున్నదని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన బిసి డిక్లరేషన్‌లో కేవలం రాజకీయ రిజర్వేషన్లు మాత్రమే లేవు అని, ఇంకా వేరే హామీలు కూడా ఉన్నాయని, వాటిని అమలు చేయకుండా ఆ పార్టీ నాటకాలు ఆడుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ చేతుల్లో ఉన్న ఈ పనులు చేయకుండా తమ చేతుల్లో లేని రాజకీయ రిజర్వేషన్ల మీద కాంగ్రెస్ నానా యాగీ చేస్తున్నదని విమర్శించారు. ఊహాజనిత శత్రువులను చూపించి తప్పించుకుంటే కుదరదని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఆడుతున్న నాటకాలను తెలంగాణ ప్రజలు ముఖ్యంగా బిసిలు అర్థం చేసుకున్నారని, స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌కు తగిన విధంగా బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

**మైకులు కట్ చేయకుండా మాట్లాడనిస్తే ఫుట్‌బాల్ ఆడుకుంటాం**

కాళేశ్వరం నివేదికలో మొత్తం గ్యాస్, ట్రాష్ మాత్రమే తప్ప అందులో ఏమీ లేదని కెటిఆర్ మండిపడ్డారు. 655 పేజీల కమిషన్ నివేదికను 60 పేజీలకు కుదించడంలోనే కాంగ్రెస్ భాగోతం అర్థమైందని విమర్శించారు. 600 పేజీల్లో వారికి ఇష్టమైనవి లేవు అని, ఆ 60 పేజీల్లో మాత్రమే వారికి ఇష్టమైనవి ఉన్నాయని, అందుకే వాటిని మాత్రమే బయటపెడుతున్నారని ఆరోపించారు. దమ్ముంటే మొత్తం 655 పేజీల నివేదికను ప్రజల ముందు పెట్టాలని డిమాండ్ చేశారు. ఉద్దేశపూర్వకంగా కెసిఆర్‌పై, బిఆర్‌ఎస్‌పై కుట్రలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. కాళేశ్వరం కమిషన్ నివేదికపై కాంగ్రెస్ పార్టీ దుష్ప్రచారం చేస్తుందని, అసెంబ్లీలో మైకులు కట్ చేయకుండా తమను అసెంబ్లీలో మాట్లాడనిస్తే ప్రభుత్వంతో ఫుట్‌బాల్ ఆడుకుంటామని అన్నారు. కాంగ్రెస్ పార్టీకీ దమ్ముందా..? అంటూ కెటిఆర్ సవాల్ విసిరారు.

# 172 దేశాల పౌరులకు భారత ఈ-వీసా సౌకర్యం...

**హైదరాబాద్ :** భారత ఈ-వీసా సౌకర్యాన్ని ప్రస్తుతం 172 దేశాల పౌరులకు అందిస్తున్నామని కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ఈ-వీసా పొందిన విదేశీయులు దేశంలోని 32 అంతర్జాతీయ విమానాశ్రయాలు, 6 ప్రధాన ఓడరేవుల ద్వారా భారత్‌లోకి ప్రవేశించవచ్చని స్పష్టం చేసింది. ఈ మేరకు కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మంగళవారం లోక్‌సభకు ఇచ్చిన లిఖితపూర్వక సమాధానంలో కీలక వివరాలు వెల్లడించారు. ప్రస్తుతం మొత్తం 13 సబ్ కేటగిరీల్లో ఈ-వీసాలు జారీ చేస్తున్నట్లు బండి సంజయ్ తెలిపారు. వీటిలో ఈ-టూరిస్ట్, ఈ-బిజినెస్, ఈ-మెడికల్, ఈ-మెడికల్ అటెండెంట్, ఈ-కాన్ఫరెన్స్, ఈ-ఆయుష్, ఈ-ఫిల్మ్, ఈ-స్టూడెంట్ వీసాలు వంటివి ఉన్నాయని పేర్కొన్నారు. పర్యాటకం, పెట్టుబడులు, ద్వైపాక్షిక సంబంధాలు, భద్రతాపరమైన అంశాలను దృష్టిలో ఉంచుకుని వీసా నిబంధనలను సరళీకృతం చేసే ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని ఆయన వివరించారు.

విదేశీ పర్యాటకులను, పెట్టుబడులను ఆకర్షించేందుకు ప్రభుత్వం గత కొన్నేళ్లుగా అనేక చర్యలు చేపట్టిందని మంత్రి తెలిపారు. ఇందులో భాగంగానే 2014 నవంబర్‌లో 43 దేశాలకు ఈ-వీసా సదుపాయాన్ని ప్రవేశపెట్టామని గుర్తుచేశారు. ఈ-వీసా దరఖాస్తు ప్రక్రియ పూర్తిగా ఆన్‌లైన్‌లోనే జరుగుతుందని, విదేశీయులు ఎక్కడి నుంచైనా దరఖాస్తు చేసుకోవచ్చని చెప్పారు.

పర్యాటకులను ప్రోత్సహించే ఉద్దేశంతో 2019లో 30 రోజుల డబుల్ ఎంట్రీ ఈ-టూరిస్ట్ వీసాను 25 డాలర్ల ఫీజుతో ప్రారంభించామని బండి సంజయ్ పేర్కొన్నారు. ముఖ్యంగా ఏప్రిల్ నుంచి జూన్ మధ్య కాలంలో (ఆఫ్-సీజన్) పర్యాటకులను ఆకట్టుకునేందుకు ఈ ఫీజును 10 డాలర్లకు తగ్గించినట్లు ఆయన తెలిపారు. పర్యాటకం, వ్యాపారం, వైద్యం వంటి చట్టబద్ధమైన ప్రయోజనాల కోసం విదేశీయులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా భారత్‌కు వచ్చేందుకు ఈ-వీసా విధానం ఎంతగానో దోహదపడుతోందని ఆయన అభిప్రాయపడ్డారు.

# న్యాయ వ్యవస్థను అవమానిస్తారా?.. హరీష్ పై మంత్రి ఉత్తమ్ ఫైర్

**హైదరాబాద్:** ప్రజాస్వామ్య వ్యవస్థలపై బీఆర్ఎస్‌కు చులకన భావం అని నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. చట్టసభలు, న్యాయస్థానాలంటే కూడా గౌరవం లేదని, న్యాయ వ్యవస్థ మీద నమ్మకం లేదని విమర్శించారు. సుప్రీంకోర్టు రిటైర్డ్ జడ్జి సారథ్యంలో నియమించిన జ్యుడిషియల్ కమిషన్ అంటే కూడా లెక్కలేదని ఆరోపించారు. ప్రజలు గత ఎన్నికల్లో బుద్ధి చెప్పినా ఇప్పటికీ వాళ్లలో మార్పు రాలేదని, తెలంగాణ సమాజానికి క్షమాపణ చెప్పుకోవాలనే సోయి కూడా లేకపోయిందని ఎద్దేవా చేశారు. పార్లమెంట్ చట్టం ద్వారా ఏర్పడిన ఎన్డీఎస్ఏ మీద నమ్మకం లేదని, మేడిగడ్డను కుంగబెట్టిన దుర్మార్గులు ఇప్పుడు ఏకంగా సీనియర్ జస్టిస్ పీసి ఘోష్ ను అవమానిస్తున్నారా..? అని ప్రశ్నించారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న మంత్రి ఉత్తమ్ మంగళవారం బిఆర్ఎస్ నేత హరీష్‌రావు చేసిన వ్యాఖ్యలపై స్పందించారు.

కాళేశ్వరం ప్రాజెక్టు పేరిట గత ప్రభుత్వం ఎన్ని అవకతవకలకు పాల్పడింది..ఎన్ని అక్రమాలకు పాల్పడిందో జ్యుడిషియల్ కమిషన్ విచారణలో బయటపడిందన్నారు. అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్, ఆనాటి ఇరిగేషన్ మంత్రి హరీష్ రావు బండారం బట్టబయలైందని, అందుకే తేలు కుట్టిన దొంగల్లా హరీష్ రావు మళ్లీ కల్లబొల్లి కబుర్లు చెబుతున్నారని అన్నారు. వాస్తవాలు దాచిపెట్టి ప్రజలను మభ్యపెట్టిన బీఆర్ఎస్ నేతల నిజస్వరూపాన్ని జ్యుడిషియల్ కమిషన్ బయటపెట్టిందని, జస్టిస్ పీసీఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికలోని అంశాలను మాత్రమే ప్రభుత్వం వెల్లడించిందని, అది రేవంత్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి రాసిన రిపోర్టు కాదనే విషయాన్ని హరీష్ రావు మరిచిపోయినట్లున్నారని విమర్శించారు.

ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు కు బదులు కాళేశ్వరం ప్రాజెక్టు ఆలోచన మొదలైనప్పటి నుంచి డిజై న్లు, నిర్మాణంలో లోపాలు, మేడిగడ్డ బ్యారేజీ కుంగుబాటు వరకు జరిగిన అవకతవకలన్నింటిపై కమిషన్ సమగ్రంగా విచారణ జరిపిం దని, ఎవరెవరు తప్పులు చేశారో, ఎవరెవరు అందుకు బాధ్యులనే వివరాలను కూడా ఈ నివేదికలో వెల్లడించిందని గుర్తు చేశారు.

**తెలంగాణ ప్రజలను ఇంకెన్ని సార్లు మోసం చేస్తారు**

తామేం తప్పు చేయలేదని పార్టీ ఆఫీసులో తప్పులు మాట్లాడి తెలంగాణ ప్రజలను ఇంకెన్ని సార్లు మోసం చేస్తారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నిలదీశారు. అప్పటి సీఎం కేసీఆర్, ఆనాడు మంత్రిగా ఉన్న హరీష్ రావును కూడా పీసీ ఘోష్ కమిషన్ విచారించిందని, వారిద్దరు స్వయంగా జ్యుడిషియల్ కమిషన్ ఎదుట హాజరయ్యారని, ఇప్పుడు పార్టీ ఆఫీసులో పెడబొబ్బలు పెడుతున్న హరీష్ రావు ఆరోజు కమిషన్ ముందు ఎందుకు ఈ వివరాలు చెప్పుకోలేదు..? అని ప్రశ్నించారు.

హరీష్ అబద్ధపు సాక్ష్యాలు, బుకాయింపులన్నీ న్యాయ వ్యవస్థ ముందు అబద్ధాలుగా తేలిపోయాయన్నారు. ఆయన చేసిన తప్పులన్ని బయటపడ్డాయని, జ్యుడిషియల్ కమిషన్ విచారణలో కేసీఆర్ పాత్ర ఏమిటో, హరీష్ రావు చేసిన ఘనకార్యాలేమిటో తేలిపోయిందని, ఎవరెవరు ఏమేం తప్పులు చేశారో కూడా బయటపడిందన్నారు. ఇప్పుడు ప్రభుత్వం ఈ నివేదికపై ఎలాంటి చర్యలు తీసుకుంటుందనే భయం వాళ్లను వెంటాడుతోందని అన్నారు.

అందుకే పార్టీ ఆఫీసుకు వచ్చి ఏకంగా జ్యుడిషియల్ కమిషన్ ను తప్పుబట్టే దుర్మార్గానికి ఒడిగట్టారని, న్యాయబద్ధ కమిషన్ కు అపార్థాలు అంటగట్టే నీచానికి దిగజారటం కూడా మీకే చెల్లిందని ఎద్దేవా చేశారు. ఇంకా ఎన్నిరోజులు ఇలా తెలంగాణ ప్రజల కళ్లుగప్పి, మభ్యపెడతారని, విచారణ కమిషన్ తేల్చిన విషయాలపైనా, ఇచ్చిన నివేదికపైన అసెంబ్లీలో చర్చిస్తామని ప్రజా ప్రభుత్వం ప్రకటించిందని గుర్తు చేశారు.

ప్రజాస్వామ్య వ్యవస్థలు, న్యాయ వ్యవస్థలు, చట్ట సభలపై తమ ప్రభుత్వానికి గౌరవముందని, అందుకే అసెంబ్లీలో ఈ నివేదికను చర్చించేందుకు సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. కాళేశ్వరంలో దోషులుగా తేలిన బాధ్యులు అసెంబ్లీకి వచ్చి చర్చలో పాల్గొనాలని కూడా ప్రభుత్వం ఆహ్వానించిందన్నారు. ఫాంహౌస్‌లో మామ డైరెక్షన్, పార్టీ ఆఫీస్ లో అల్లుడి యాక్టింగ్ ఇకనైనా ఆపాలని అన్నారు. అసెంబ్లీకి వచ్చి చేసిన తప్పులు ఒప్పుకుని నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలకు క్షమాపణలు చెప్పుకోవాలన్నారు.

**నిజాలు నిగ్గుతేలిస్తే అది రాజకీయ కక్ష సాధింపా**

మీరు వేలకోట్ల అవినీతి చేస్తే ఒప్పు.. మేం విచారణ చేసి నిజాలు నిగ్గుతేలిస్తే అది రాజకీయ కక్ష సాధింపా.? అని ఉత్తమ్ ప్రశ్నించారు. కమిషన్ల కక్కుర్తితో ప్రజలను, రైతులను పదేళ్లపాటు మోసం చేశారని, ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టుకు హైడ్రాలజీ అనుమతులు ఇస్తే దాచిపెట్టారన్నారు. నిపుణుల కమిటీ మేడిగడ్డ వద్ద బ్యారేజీల నిర్మాణం వద్దని చెపితే తొక్కిపెట్టారని, బ్యారేజీలు ఎక్కడ కట్టాలో మీరే నిర్ణయించుకున్నారని అన్నారు.

కుంగి పోయే ప్రాజెక్ట్ కట్టినందుకు సిగ్గుపడాల్సింది పోయి హరీష్ రావు కొత్త రికార్డు సృష్టించారని, అది తమ గొప్పతనం అని జనం చెవిలో పువ్వులు పెట్టె ప్రయత్నం చేశారన్నారు. ఒక్క మాట కూడా నిజం చెప్పకుండా డూప్ ప్రెజెంటేషన్ మరో సారి ఇచ్చారన్నారు.

నారాయణపేట కొడంగల్ ప్రాజెక్ట్‌కు ఉమ్మడి రాష్ట్రంలోనే జీవో ఇచ్చారని, తమ ప్రభుత్వం ఒక్క రూపాయి బిల్లు కూడా ఇప్పటి వరకు ఆ ప్రాజెక్ట్ కు ఇవ్వలేదని స్పష్టం చేశారు. ఇక్కడే కాదు..ఎక్కడైనా పనులు జరుగకుండా ఒక్క రూపాయి బిల్లు ఇవ్వకూడదని ముఖ్యమంత్రి స్పష్టమైన అదేశాలు జారీ చేశారని చెప్పారు. చివరకు కేబినేట్ ఆమోదం లేకుండానే మామ అల్లుళ్లు సంతకాలు చేసుకుని కాళేశ్వరం ప్రాజెక్టు కట్టి తెలంగాణ ప్రజలను దగా చేశారని ఆరోపించారు.

తెలంగాణ ప్రయోజనాలను పాతరపెట్టి, ఆర్థికంగా లక్ష కోట్ల దుర్మార్గానికి ఒడిగట్టిన బీఆర్ఎస్ లీడర్లకు నైతికంగా మాట్లాడే హక్కు కూడా లేదని మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి స్పష్టం చేశారు.

# ఎన్‌హెచ్65 విస్తరణకు గడ్కరీ గ్రీన్‌సిగ్నల్

**హైదరాబాద్:** రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న జాతీయ రహదారుల మంజూరీపై కేంద్ర ఉపరితల రవాణాశాఖ మంత్రి నితిన్ గడ్కరీతో రోడ్లు, భవనా ల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సుదీర్ఘంగా సమావేశమై చర్చించారు. మంత్రితోపాటు తెలంగాణ ఎంపిలు, ఢిల్లీలో తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి ఏపి జితేందర్ రెడ్డిలు ఈ భేటీకి హాజరయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణలో పెండింగ్‌లో ఉన్న పలు రహదారులకు సంబంధించి మంత్రి కోమటిరెడ్డి వినతిప త్రం అందించారు. కేంద్రమంత్రి గడ్కరీతో సమావేశం పై మంత్రి కోమటిరెడ్డి సంతృప్తి వ్యక్తం చేశారు. ఉప్పల్ ఫ్లైఓర్ పనులపై నిరంతరం పర్యవేక్షిస్తున్నానని, వీటితో రాష్ట్రంలో ప్రజలకు మెరుగైన రహదారుల అందించేందుకు హ్యామ్ విధానంలో ఇప్పటికే రోడ్లను ఎంపిక చేశామని మంత్రి కోమటిరెడ్డి పేర్కొన్నారు. మల్కాపూర్ నుంచి విజయవాడ (అమరావతి) వరకు రహదారిని 4 వరుసల నుంచి 6 వరుసలుగా విస్తరించడంతో పాటు స ర్వీస్ రోడ్లను నిర్మించాలని గడ్కరీని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కోరారు. డెత్ రోడ్డుగా పిలిచే హైదరాబాద్- టు విజయవాడ రహదారిపై (ఎన్‌హెచ్-65) జూ లై 27 న జరిగిన ప్రమాదంలో ఏపికి చెందిన ఇద్దరు డిఎస్పీల మృతి చెందిన విషయాన్ని గడ్కరీ దృష్టికి మంత్రి కోమటిరెడ్డి తీసుకెళ్లారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి విజ్ఞప్తిపై సానుకూలంగా గడ్కరీ స్పందించారు. ఆగష్టు 15 వ తేదీన నిర్వహించే ఫైనాన్స్ మీటింగ్‌లో ఎన్‌హెచ్-65 విస్తరణకు ఆమోదిస్తామని త్వరితగతిన అంచనాలు రూపొందించి పంపాలని, వెంటనే టెండర్లు పిలుస్తామని గడ్కరీ హామీనిచ్చారు.

**ఆరు వరుసల రహదారిగా రీజనల్ రింగ్‌రోడ్డు**

రీజనల్ రింగ్ రోడ్డు ఉత్తర భాగానికి సంబంధించి భూ సేకరణ పూర్తి చేసిన విషయాన్ని గడ్కరీతో మంత్రి కో మటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. వీలైనంత త్వరగా ప నులు ప్రారంభించాలని గడ్కరీని మంత్రి కోరారు. 4 వ రుసలుగా నిర్మించాలనుకున్న రీజనల్ రింగ్‌రోడ్డు ను భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకొని 6 వరుసలు గా నిర్మించేందుకు ఎస్టిమేషన్లు మాడిఫై చేస్తున్నామని, టెండర్లను సైతం అందుకు అనుగుణంగా ఫైనలైజ్ చేస్తమని గడ్కరీకి మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వివరించారు. ఆర్ఆర్ఆర్ దక్షిణ భాగం ఇండస్ట్రీయల్ కారిడార్‌గా రూపుదిద్దుకొనున్న నేపథ్యంలో వేగంగా పనులు చేపడితే అనుకున్న వ్యయంలోనే భూసేకరణ పూర్తవుతుందని, ఆలస్యం జరిగితే భూ సేకరణకు ధరలు పెరి గి ప్రాజెక్టుకు ఇబ్బంది కలిగే అవకాశం ఉందని గడ్కరీకి మంత్రి కోమటిరెడ్డి వివరించారు. మంత్రి కోమటిరెడ్డి విజ్ఞప్తిపై స్పందించిన గడ్కరీ అలైన్‌మెంట్ ప్రపోజల్స్ పంపితే, అనుకున్న దానికన్నా ముందే పనులు ప్రారంభించేలా చర్యలు చేపడతామని హామీనిచ్చారు.

**ఎల్‌బినగర్-మల్కాపూర్ ఎలివేటెడ్ కారిడార్‌గా**

చింతల్‌కుంట చెక్‌పోస్ట్ నుంచి హయత్‌నగర్, ఆల్ ఇండియా రేడియో స్టేషన్ వరకు దాదాపు 5 ట కిలోమీటర్ల ప్రాంతాన్ని ఎలివేటెడ్ కారిడార్‌గా నిర్మించడంతో పాటు నాగ్‌పూర్‌లో మాదిరిగా డబుల్ డెక్కర్ ఫ్లైఓవర్‌గా నిర్మాణం చేపట్టాలని కేంద్రతమంత్రి గడ్కరీకి మంత్రి కోమటిరెడ్డి విజ్ఞప్తి చేశారు. కోమటిరెడ్డి చేసిన విజ్ఞప్తికి గడ్కరీ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు. హైదరాబాద్ -టు శ్రీశైలం రహదారి టైగర్ రిజర్వ్ నుంచి వెళ్తున్న ప్రాం తాన్ని ఎలివేటెడ్ కారిడార్‌గా గుర్తించాలని మంత్రి కో మటిరెడ్డి విజ్ఞాపనకు కేంద్రమంత్రి నితిన్‌గడ్కరీ ఆమో దం తెలిపారు. దీనికి సంబంధించిన అలైన్‌మెంట్‌కు అ ప్రూవల్ ఇస్తామని కేంద్రమంత్రి గడ్కరీ హామీనిచ్చారు. హైదరాబాద్ %-% టు మన్నెగూడ ఈ రహదారికి సంబంధించి నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ లో ఉన్న అంశాన్ని త్వర గా పూర్తి చేసి కాంట్రాక్టర్‌ను ఒప్పించి త్వరితగతిన ప నులు పూర్తిచేయడానికి సహకరించాలని మంత్రి కొమటిరెడ్డి వెంకట్ రెడ్డి కేంద్రమంత్రి నితిన్‌గడ్కరీకి విజ్ఞప్తి చే శారు. వేగంగా అన్ని అంశాలను పరిశీలిస్తామని కేంద్ర మంత్రి గడ్కరీ హామీ ఇచ్చారు. ' ఇవే కాకుండా, సేతు బంధన్, సిఆర్ఐఎఫ్ నుంచి ప్రపోజల్స్ ఫర్ సాంక్షన్ కు మంత్రి కోమటిరెడ్డి విజ్ఞప్తి చేయగా వచ్చే వారం ప్ర పోజల్స్ పంపించి మంజూరు చేయించుకోవాలని గడ్కరీ మంత్రి కోమటిరెడ్డికి సూచించారు.

# నివేషణ స్థలాల స్కామ్‌కు కేర్ ఆఫ్ అడ్రెస్‌గా నిలిచిన సాక్షి స్టాఫ్ రిపోర్టర్...

**"ఎట్టకేలకు మున్సిపాలిటీని హౌసింగ్ బోర్డును, డీపీఆర్ఓ ను చీటింగ్ చేసిన చీటింగ్ సాక్షి స్టాఫ్ రిపోర్టర్ బండారం బహిర్గతం అయ్యింది. రేజిస్ట్రేషన్ నెంబర్ వచ్చాక నన్ను ఎవ్వరు ఏమి చేయలేరని మానుకోట అధికారులకు జర్నలిస్ట్ లకు సవాల్ విసురుతూ... నివేషణ స్థలాల స్కామ్ కు సాక్షి స్టాఫ్ రిపోర్టర్ కేర్ అఫ్ అడ్రెస్ గా నిలిచాడు. 2023 లో 255 సర్వే నంబర్ జర్నలిస్టులకు ఇచ్చిన 58 మంది నివేషణ స్థలాల్లో మానుకోట సాక్షి స్టాఫ్ రిపోర్టర్ రెవిన్యూ అధికారికి అఫిడవిట్ ఇవ్వలేదు అని సమాచార హక్కు ద్వారా బాధిత జర్నలిస్ట్ పక్కా సేకరణ చేసిన సంఘటన వెలుగు చూసింది. 58మందిలో ఓ జర్నలుస్టు భార్య ఉద్యోగస్తురాలు కనుక ఆయనకు అర్హత లేదు నేను శుద్ధ పూసను నాకు అతని పేరున కొట్టేసి ఇవ్వండి అన్నాడా!లేక తనే కొట్టేసి తన పేరు స్కెచ్ పెన్ను తో రాసు కున్నాడా అంటే పక్కా తానే కొట్టేసి అధికారుల పేర్లు చెప్పుకుంటూ.. మొత్తం మీద తోటి జర్నలిస్టు నోట్లో మట్టి కొట్టి కుక్కబుద్ధిని ప్రదర్శించి నట్లు తెలుస్తోంది.అయితే ఇప్పటి వరకు తన దగ్గర ఉన్న నివేషణ స్థల పట్టా పై బాధిత జర్నలస్ట్ పేరు ఉన్నది కాని వైట్నర్ పెట్టి చెడిపి ఆ పట్టా తోనే ఇంత ఘరానా మోసానికి పాల్పడ్డాడని కూడా టాక్ నడుస్తోంది.. ఆ పట్టాను అధికారులు తెప్పించుకుని ఇన్వెస్టిగేషన్ చేయాలి అని బాధితుడు కోరుకుంటున్నాడు**

**తొలి సమయం, మహబూబాబాద్ ఆగష్టు5:** వివరాల్లోకి వెళితే... 2023 లో 58మందికి ఇచ్చిన నివేషణ స్థలాల్లో 40వ నంబర్ పై ఉన్న ఓ లబ్దిదారుడైన జర్నలిస్ట్ కు బిపిఎల్ కింద అర్హత లేనట్లు, మొత్తం 57మందికి అర్హత ఉన్నట్లుగా, అతని భార్య కు ఉద్యోగం ఉన్నట్లు, ఇతనికి ఒక్కనికే తెలిసి నట్లు, 58మందిలో ఇంకే జర్నలిస్టు కుటుంబానికి ఎంప్లాయ్ మెంట్ బ్యాక్ గ్రౌండ్ లేనట్లు, మానుకోట సాక్షి స్టాఫ్ రిపోర్టర్ గత చవట డీపీఆర్ వోను జేబులో మనిషి గా ఉపయోగించుకుని బీపీల్ స్కీం ను జిల్లా కేంద్రం లో గబ్బు చేసాడు ఒకే కుటుంబం గా ఉన్న మానుకోట జర్నలిస్టు కుటుంబాన్ని అర్హులు అనర్హులు పేరున చీల్చిన సాక్షి స్టాఫ్ రిపోర్టర్ పై చీటింగ్ కేసు నమోదు చెయ్యాలని బాధిత జర్నలిస్ట్ రెండు సంవత్సరాలనుండి న్యాయపోరాటం చేస్తున్న మాట విదితమే.. కనుక చీటింగ్ కేసుకు సరిపడా అన్ని చీటింగ్ అర్హతలు ఉన్న మానుకోట సాక్షి రిపోర్టర్ పై చీటింగ్ కేసు నమోదు అవుతుందా!లేదా..ఇంకా సాక్షి ఇంఫ్లుయెన్సీ ని అడ్డుపెట్టుకొని సాగదీస్తాడా! వేచి చూద్దాం...

# బెంగాలీ భాషతో ఎవరూ ఆడుకోవద్దు: దీదీ

బతకాలనే రామకృష్ణ పరమహంస బోధించారు. స్వామి వివేకానంద కూడా 'ఐక్యమత్యమే బలం' అన్నారు. వివేకానంద, సుభాష్‌చంద్ర బోస్, రాజా రామ్మోహన్ రాయ్ వంటి వారిదందరి భాష బెంగాలీయే అని పేర్కొన్నారు. 'ప్రజలు నీటిని వారి భాషల్లో వేరువేరు రీతుల్లో పిలుస్తారు. అలాగే అమ్మను కూడా ఆయా భాషల్లో వేరువేరుగానే పిలుస్తారు, అయినప్పటికీ అమ్మ అమ్మే' అన్నారు. కామర్పుకూర్ రామకృష్ణ మఠం కార్యదర్శి స్వామి లోకోత్తరానంద చైర్మన్‌గా జైరంబాటి కామర్పుకూర్ అభివృద్ధి బోర్డు ఏర్పాటును కూడా మమతా బెనర్జీ ఈ సందర్భంగా ప్రకటించారు.

# ఉపాధి హామీ నిధులు పెంచండి.. కేంద్ర మంత్రికి మంత్రి సీతక్క విజ్ఞప్తి

మంత్రి సీతక్క మాట్లాడుతూ గత ఏడాది కేంద్రం 12 కోట్ల పని దినాలు మంజూరు చేసినప్పటికీ, ఈ ఏడాది కేవలం 6.5 కోట్ల పని దినాలకే పరిమితం చేయడం గ్రామీణాభివృద్ధికి అడ్డంకిగా మారిందని కేంద్రమంత్రి దృష్టికి తెచ్చారు. ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామీణ ప్రజలకు ఉపాధితో పాటు మౌలిక సదుపాయాలు కూడా అందిస్తున్నామని తెలిపారు.

ఉపాధిపై ఆంక్షలు లేకుండా నిధులను పెంచాలని కోరుతూ వినతిపత్రాన్ని కేంద్ర మంత్రికి అందజేశారు. సీతక్క విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించిన కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

**ఎంపి కనిమొళిని కలిసిన సీతక్క.**

రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క, గ్రేటర్ వరంగల్ మేయర్ గుండు సుధారాణి మంగళవారం ఢిల్లీలో డిఎంకె ఎంపి కనిమొళిని మర్యాదపూర్వకంగా కలిశారు. తెలంగాణ, తమిళనాడు రాష్ట్రాల్లో అమలవుతున్న సంక్షేమ పథకాల వివరాలను ఒకరికొకరు తెలుసుకున్నారు. సీతక్కను తమిళనాడుకు రావాలని కనిమొళి ఆహ్వానించారు.

# నిజమైన భారతీయుడు ఎవరనేది మీరు నిర్ణయించలేరు.. సుప్రీంకు కూటమి నేతల కౌంటర్

పేర్కొంది. కాగా రాహుల్ గాంధీ భారత భద్రతా దళాలను ఎంతో గౌరవిస్తారని, ప్రతిపక్ష నాయకుడిగా ప్రభుత్వాన్ని ప్రశ్నించే హక్కు ఆయనకు ఉందని వయనాడు కాంగ్రెస్ ఎంపి ప్రియాంక గాంధీ వాద్రా అన్నారు. మంగళవారం పార్లమెంటు హౌస్ కాంప్లెక్స్‌లో ఆమె విలేకరులతో మాట్లాడుతూ.. 'నిజమైన భారతీయుడు ఎవరనేది న్యాయమూర్తులు నిర్ణయించలేరు. ప్రభుత్వాన్ని ప్రశ్నించడం ప్రతిపక్ష నేతగా రాహుల్ బాధ్యత' అని అన్నారు. రాహుల్ ఎప్పుడూ సైన్యానికి వ్యతిరేకంగా మాట్లాడరని, ఆర్మీని గౌరవిస్తారని ప్రియాంక అన్నారు.

# తెలంగాణలో మరో నాలుగు రోజులు వానలు



**హైదరాబాద్:** రుతుపవన ద్రోణి, బంగాళాఖాతంలో కొనసాగుతున్న ఉపరితల ఆవర్తన ప్రభావంతో రాష్ట్ర వ్యాప్తంగా వర్షాలు కురుస్తున్నట్లు హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఈ క్రమంలో రాష్ట్రంలో మరో నాలుగు రోజుల పాటు రాష్ట్రంలో పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. బుధవారం రాష్ట్రంలోని వికారాబాద్, సంగరెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో అక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఉరుములు, మెరుపులు, గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీస్తాయని, ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది. దీంతో పాటుగా మరో మూడు రోజులు సైతం పలు జిల్లాల్లో వర్షాలు కురుస్తాయని వెల్లడించింది. భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. కాగా మంగళవారం అత్యధికంగా హైదరాబాద్‌లోని అంబర్‌పేటలో 115.6 మిల్లీమీటర్లు, షేక్‌పేటలో 105.2 మిల్లీమీటర్ల వర్షపాతం కురిసినట్లు వాతావరణ కేంద్రం వెల్లడించింది.

# వీసాలపై అమెరికా మరో బాంబు.. టూరిస్టు వీసాలకు బ్యాంకు గ్యారంటీలు




**వాషింగ్టన్:** వలసదారులపై కఠినమైన ఆంక్షలను అమలు చేస్తున్న అమెరికా తాజాగా వీసా ఆశావహుల నెత్తిపై మరో బాంబు పేల్చడానికి సిద్ధమయింది. బిజినెస్, టూరిస్టు వీసాల కోసం దరఖాస్తు చేసుకునే వారు 15 వేల డాలర్లదాకా బాండ్ చెల్లించాలని ఆ దేశం ప్రతిపాదించింది. ఈ మేరకు మంగళవారం(స్థానిక కాలమానం ప్రకారం)ఫెడరల్ రిజిస్ట్రీలో నోటీసులు పబ్లిష్ చేయనుంది. 12 నెలల పైలట్ ప్రోగ్రాం కింద ఈ కొత్త నిబంధనను తీసుకు రానున్నట్లు అమెరికా విదేశాంగ శాఖ తెలిపింది. బీ1( బిజినెస్), బీ2(టూరిస్టు) వీసాలపై ఈ నిబంధనను తీసుకు రానున్నారు. ఫెడరల్ రిజిస్ట్రీలో అధికారిక నోటీసు పెట్టిన 15 రోజుల్లో ఈ పైలట్ పథకం అమలుకానుంది. దీనిప్రకారం బిజినెస్, పర్యాటక వీసాల కోసం దరఖాస్తు చేసుకునే వారు అమెరికా ప్రవేశం పొందాలంటే కనీసం 5వేలు, 10 వేలు,లేదా 15 వేలడాలర్లదాకా సెక్యూరిటీ బాండ్లను సమర్పించాల్సి ఉంటుంది. వీసాకోసం దరఖాస్తు చేసుకునే సమయంలో ఈ మొత్తాన్ని చెల్లించాల్సి ఉంటుంది. ఒక వేళ సదరు వీసాదారుడు నిబంధనలు సక్రమంగా పాటించి, గడువు పూర్తయిన తర్వాత దేశం వీడి వెళ్లే సమయంలో ఈ మొత్తాన్ని రీఫండ్ చేస్తారు. అలా కాకుండా చట్టవిరుద్ధంగా నడుచుకున్నా, గడువు ముగిశాక కూడా అమెరికాలో ఉండడం లాంటివి చేస్తే ఎలాంటి రీఫండ్ దక్కదు. అయితే ఈ బాండ్ నిబంధన అన్ని దేశాలకు వర్తించదట! షూరిటీ వర్తించే దేశాల జాబితాను అమెరికా విదేశాంగ శాఖ త్వరలోనే ప్రకటించనుంది. 90 రోజుల బిజినెస్, పర్యాటక ప్రాణాల కోసం తీసుకొచ్చిన వీసా వేవర్ పథకం కింద ఉన్న దేశాలకు ఈ బాండ్ వర్తించబోదని సంబంధిత అధికారులు చెప్పారు. ఈ పథకం కింద 42 దేశాలున్నాయి. అందులో మెజారిటీ ఐరోపా దేశాలు కాగా కొన్ని ఆసియా, మధ్యప్రాచ్యంనుంచి కూడా ఉన్నాయి. వీసా గడువు తీరినా కొంతమంది దేశం వీడి వెళ్లడం లేదని, అందుకోసమే ఈ నిబంధనను తీసుకువచ్చినట్లు అధికారులు చెప్తున్నారు. గతంలో ట్రంప్ తొలిసారి అధ్యక్షుడుగా ఉన్న సమయంలో ఈ తరహా పైలట్ ప్రాజెక్టును తీసుకువచ్చారు. అయితే కొవిడ్ మహమ్మారి కారణంగా అప్పుడు ప్రపంచవ్యాప్తంగా ప్రయాణాలు నిలిచిపోవడంతో

## జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవ మరియు ఆశ డే కార్యక్రమం






**తొలి సమయం పెబ్బేరు ఆగస్టు 5** %ూాఎజ%/ పెబ్బేరు మండల వైద్య అధికారి డాక్టర్ ప్రవళిక మేడమ్ ఆధ్వర్యంలో జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవ (%చీణణ%) గురించి ఆశా కార్యకర్తలకు మరియు వైద్య సిబ్బంది కి ట్రైనింగ్, అల్బెండ్ జోల్ 1వ సంవత్సరము నుండి 19వ సంవత్సరం వరకు పిల్లందరికీ తేది.11- 08 - 2025 రోజు ప్రభుత్వ పాఠశాలల్లో, ప్రైవేట్ పాఠశాలల్లో, జూనియర్ కాలేజీలో, అంగన్వాడీ కేంద్రంలో ఆల్బెండ్ జోల్ ట్యాబ్లెట్ ఇచ్చి మ్రిగించాలి అన్ని చెప్పినారు.అలాగే ప్రతి మంగళవారం మరియు ప్రతి శుక్రవారం రోజు డ్రై డే కార్యక్రమమూలో ఆశ కార్యకర్త, వైద్య సిబ్బంది పాల్గొనాలని. డెంగ్యూ, మలేరియా, చికున్ గున్యా సీజనల్ వ్యాధులు రాకుండా చుసుకోవాలి.ఇట్టి కార్యక్రమంలో పల్లె దవాఖాన డాక్టర్ సుధారాణి, హెల్త్ సూపర్వైజర్ లీలమ్మ, పార్వతి, హెల్త్ అసిస్టెంట్ రాజశేఖర్, తిరుపతయ్య, %ూచీవీ% లు మరియు ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు

## కేసముద్రం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ పారిశుద్ధ కార్మికులకు దుస్తులు,పాదరక్షకముల అందచేత.



**తొలి సమయం:ఇనుగుర్తి, ఆగష్టు, 05**కేసముద్రం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఇనుగుర్తి మండలం అయ్యగారిపల్లెలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు మామిడి అశోక్ గారి సహకారంతో జోనల్ చైర్మన్ మాధవ పెద్ది వెంకటరెడ్డి గారి సమక్షంలో పారిశుద్ధ కార్మికులకు దుస్తులు పాదరక్షకములు,చేతి గ్లౌజులు పంపిణీ చేయడం జరిగినది. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షుడు మామిడి అశోక్ మాట్లాడుతూ కరోన సమయంలో తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ఊరు బాగు కోసం సానిటేషన్ చేసి గ్రామ వీధుల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లి ఊరుని ఎంతో పరిశుభ్రంగా ఉంచడంలో వీరి పాత్ర మరువలేనిదని ఈ సందర్భంగా వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో చార్టెడ్ ప్రెసిడెంట్ డాక్టర్ చంద్రశేఖర్ ఫాస్ట్ జోనల్ చైర్మన్ ఎర్నం శ్రీరాములు సభ్యులు డాక్టర్ మోహన్ నాయక్ రాపోల్ శ్రీనివాస్ రుద్ర శ్రీకాంత్ ముదిరెడ్డి శ్రీనివాసరెడ్డి మడిపెద్ది వెంకటేష్ మామిడిసోమయ్య.గ్రామ సచివాలయ సెక్రటరీ వాణి మేడం గ్రామపంచాయతీ సిబ్బంది అఖిల్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## సెప్టెంబర్ 01 న జరిగే మహా ధర్నాను జయప్రదం చేయండి.



**తొలి సమయం.ఆగష్టు.05**పిఆర్టియు టిస్ఇనుగుర్తి మండల శాఖ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం జడ్పీహెచ్ఎస్ ఇనుగుర్తి పాఠశాల యందు ప్రారంభించారు ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షులు శ్రీ సూరం భాస్కర్ రెడ్డి గారు మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న బకాయిలన్నీ ఈనెల 15లోగా పూర్తి చేయుటకు ప్రభుత్వం కృతనిత్యంతో ఉన్నదని తెలియజేస్తూ సెప్టెంబరు 1న పిఆర్టియు రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో ఇందిరా పార్క్ నందు నిర్వహించ తలపెట్టిన మహా ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో భాగస్వామ్యం కావలసిందిగా మండల ఉపాధ్యాయులను కోరనైనది. ఇట్టి కార్యక్రమంలో ఇనుగుర్తి పాఠశాల ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయులు అమ్మాయి అక్కయ్య గారు మండలి శాఖ కార్యదర్శి రమేష్ అసోసియేట్ అధ్యక్షులు వీరన్న, దేవేందర్,రాములు మరియు ఇనుగుర్తి పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు

## జయపురం పాఠశాల విద్యార్థులకు టై, బెల్ట్ లు పంపిణి

**తొలి సమయం ఆగస్టు 5 :**నర్సింహులపేట మండలం జయపురం గ్రామ ప్రభుత్వ పాఠశాల లో సుమారు 80 మంది విద్యార్థులకు ఎనిమిది వెయ్యిల రూ: విలువ చేసే టై %ఁ% బెల్ట్ లు మందుల చుక్కమ్మ గారి జ్ఞాపకార్థం వారి కుమారుడు మాజీ సర్పంచ్ మందుల యాకన్న పాఠశాలలోని విద్యార్థినీ విద్యార్థులకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఓ వెంకటయ్య మాట్లాడుతూ పాటశాలకు ఎలాంటి అవసరం ఏర్పడిన గ్రామస్తులు సహాయం చేయడంలో ముందుంటారని, విద్యార్థులకు టైం, బెల్ట్ లు అందజేయడం చాలా సంతోషంగా ఉందని, ఉపాధ్యాయులతో కలిసి మందుల యాకన్నకు శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంఈఓ రాంమోహన్ రావు హాజరై మాట్లాడుతూ ప్రయివేటు పాఠశాలలకు దీటుగా, ప్రభుత్వ పాఠశాలల్లో తగిన అర్హతలు, మంచి అనుభవం ఉన్న ఉపాధ్యాయులచే విద్యా బోధన అందిస్తున్న మని, ప్రభుత్వ పాఠశాలల్లో ఉచితంగా రెండు జతల ఏకరూప దుస్తులు, పాఠ్య పుస్తకాలు, రాత పుస్తకాలు, మధ్యాహ్న భోజన పథకంలో పౌష్టిక ఆహారాన్ని అందిస్తున్నానమని,




విద్యార్థుల తల్లిదండ్రులు ఆలోచించి తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి వెంకట్రాం, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ అధ్యక్షురాలు మందుల ఉపేంద్ర, రిటైర్మెంట్ పీఈటీ నెలకుర్తి, వీరారెడ్డి, మాజి ఎస్ఎంఎస్ చైర్మన్ రావుల శ్రీనివాస్, చెన్నారెడ్డి, పీఆర్పీ లు వీరన్న,రవి ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు

## రైతాంగానికి సరిపడా యూరియాను సరఫరా చేయాలి.




**ఇల్లెందు వ్యవసాయ శాఖ కార్యాలయం ముందు న్యూడెమోక్రసీ ధర్నా**

**తొలి సమయం, ఇల్లందు.ఆగస్టు, 05.**యూరియా కొరతను నివారించి రైతాంగానికి సరిపడా యూరియాను అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ మంగళవారం ఇల్లెందు వ్యవసాయ శాఖ కార్యాలయం ముందు సిపిఐ(ఎమ్ -ఎల్)న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.సిపిఐ (ఎం-ఎల్)న్యూడెమోక్రసీ ఇల్లందు డివిజన్ కార్యదర్శి తుపాకుల నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఆవునూరి మధు మాట్లాడుతూ రైతాంగానికి సరిపడా యూరియాను అందించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వైఫల్యం చెందాయని విమర్శించారు. నెలరోజులుగా యూరియా కొరకు రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.అనేకసార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ప్రజా ప్రతినిధులు, అధికారులు పట్టించుకోవడంలేదని విమర్శించారు. వెంటనే ప్రజా ప్రతినిధులు జోక్యం చేసుకొని యూరియా కొరతను నివారించేందుకు తగిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.లేని యెడల పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడుతామని హెచ్చరించారు.

ఈకార్యక్రమంలో జె. సీతారామయ్య, కొక్కు సారంగపాణి, పూనెం రంగయ్య,కల్తీ వెంకటేశ్వర్లు,పర్షిక రవి,ఈసం కృష్ణ,ఎట్టి నరసింహారావు, అటికం శేఖర్, ఎనగంటి చిరంజీవి, రమేష్,లాజర్, బొమ్మెర్ల వీరన్న,, గూగులోత్ రామచందర్,మేకల వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లందు ప్రభుత్వ ఆసుపత్రి ముందు పివైయల్(పి వై ఎల్) -

**తొలి సమయం, ఇల్లందు.ఆగస్టు, 05.**

వైద్య రంగంలో ఖాళీ పోస్టులు భర్తీ చేయాలనీ, సమస్యలు పరిష్కారం చేయాలనీ కోరుతూప్రగతిశీల యువజన సంఘం (పి వై ఎల్), ప్రగతిశీల మహిళా సంఘం( పి ఓ డబ్ల్యు)ఆధ్వర్యంలో ఇల్లందు ఆసుపత్రి ఎదుట ఆందోళన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ప్రగతిశీల మహిళా సంఘం ఇల్లందు పట్టణ కార్యదర్శి లతక్క అధ్యక్షతన జరిగిన ఆందోళన కార్యక్రమం లో పి వై ఎల్ రాష్ట్ర అధ్యక్షుడు మోకాళ్ళ రమేష్,రాష్ట్ర కమిటి సభ్యుడు మోతిలాల్, పి ఓ డబ్ల్యూ జిల్లా అధ్యక్షురాలు కోటక్క మాట్లాడుతూఇల్లందు నియోజకవర్గం లో ఒక ప్రభుత్వ మెడికల్ కాలేజీ ని ఏర్పాటు చేయాలి అని,వంద పడకల ఆసుపత్రి ని తొందరగా పేదల కు అందుబాటులోకి తీసుకోరావాలని, వైద్య రంగాలలో డాక్టర్స్,నర్స్, ఫార్మాసిస్ట్, ల్యాబ్ టెక్నీషియన్ పోస్టులు వేలాది ఖాళీ గా ఉన్నాయి అని, వెంటనే భర్తీ చేయాలనీ, ఆప్థోమలోజిస్ట్, ఈ. ఎన్. టి, గుండెకి సంబంధించిన వైద్యుడిని, చిన్న పిల్లల వైద్యుడిని నియమించాలని, వర్షాకాలం ప్రారంభం అయింది అని, పాము తెలు కాటు వాక్సిన్ ని




అందుబాటులో ఉండాలని, టైపాయిడ్, మలేరియా, డెంగీ లాంటి విష జ్వరాలు అరికట్టాలని, ఇల్లందు లో శవాల భద్రపరిచే గదిని ఆధునికరించాలని, రాత్రి సమయం లో డాక్టర్స్ ని అందుబాటులో ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలని, కొందరు డాక్టర్స్ ప్రైవేట్ క్లినిక్ ని నిర్వహిస్తు సమయంపాలన పాటించడం లేదని ఆవేదన చెందారు.వైద్య రంగాల్లో సమస్య లు పరిష్కారం చేయకుంటే వైద్య శాఖ మంత్రి ని ముట్టడిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమం ప్రగతిశీల మహిళా సంఘం, ప్రగతిశీల యువజన సంఘం నాయకులు పాల్గొన్నారు.

## బిజెపి,బిఆర్ఎస్ పార్టీ లపై మంత్రి వాకటి శ్రీ హరి ఫైర్.

**మంత్రి వెంట మిడియా చిట్ చాట్ లో పాల్గొన్న కోరం కనకయ్య.**

**42% రిజర్వేషన్ అమలు కోసం తెలంగాణ బిజెపి,బిఆర్ఎస్ నాయకులు తమ వెంట కదిలి రావాలని విజ్ఞప్తి.**

**తొలి సమయం, ఇల్లందు.ఆగస్టు, 05.**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న 42% బిసి రిజర్వేషన్ లో భాగంగా పార్లమెంట్ లో బిసి రిజర్వేషన్ బిల్లు అమోదించాలని కోరుతూ టిపిసిసి ఛలో ఢిల్లీ మహధర్నా పిలుపు లో భాగంగా ఈరోజు ఢిల్లీ డాక్టర్ బిఆర్ అంభేద్కర్ ఆడిటోరియం వద్ద తెలంగాణ రాష్ట్ర పశు సంవర్ధక శాఖ,ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంచార్జ్ మంత్రివర్యులు వాకటి హరి,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్




తో కలిసి మిడియా చిట్ చాట్ లో పాల్గొన్న ఇల్లందు నియోజకవర్గం శాసన సభ్యులు కోరం కనకయ్య . వారితో పాటు పాల్గొన్న ఇల్లందు మార్కెట్ కమిటి చైర్మెన్ బానోత్ రాంబాబు ,బయ్యారం మండలం సొసైటి చైర్మెన్ మూల మధుకర్ రెడ్డి,నాయకులు భుక్యా ప్రవీణ్ నాయక్,టిన్జివో నాయకులు తదితరులు పాల్గొన్నారు..

## వారసత్వంగా వస్తున్న భూమికి పాస్ బుక్ చెయించాలి...

**తొలిసమయం,డెస్క్ హైదరాబాద్ ఆగస్టు 5:** వారసత్వంగా వస్తున్న భూమి ముత్తయ్య వీరయ్య మనవడు ప్రేమ్ కుమార్ కు ఉండవలసిన ఒక ఎకుర 20 గుంటలకు పాస్ పుస్తకం చేయించాలని తుంగతుర్తి తహసిల్దార్ ఆఫీస్ లో నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ సోషల్ సర్వీస్ ఫర్ చేంజ్ ఆఫ్ ఇండియా అధ్యక్షులు మంగళంపల్లి హుస్సేన్ టీం సభ్యులు కలిసి వినతి పత్రం ఇచ్చారు ఈ కార్యక్రమంలో టీం సభ్యులు రాష్ట్ర కమిటీ సభ్యులు గంధంలాలయ గొల్లపెల్లి మహేష్ జిల్లా కమిటీ సభ్యులు పల్లేరుల రమేష్ గాదె కృష్ణ రామాంజనేయులు యాకయ్య తదితరులు



# ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ ఆవరణలో ప్లాంటేషన్ త్వరితగతిన పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.



**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం ఆగస్టు 5** ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ ఆవరణలో ప్లాంటేషన్ త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత శాఖల అధికారులను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆదేశించారు. మంగళవారం ఉదయం కలెక్టర్ స్థానిక సంస్థల అధనపు కలెక్టర్ విద్యాచందనతో కలిసి ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ ఆవరణలో జరుగుతున్న చెట్లు తొలగింపు మరియు పరిసరాల క్లీనింగ్ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యూనివర్సిటీ ఆవరణలో నిర్మించబోవు భవనాల, కంప్యూటర్ ల్యాబ్లు, తరగతి గదులు వాటికి అనుగుణంగా ప్రదేశాన్ని చదును చేయాలని సూచించారు. యూనివర్సిటీ ఆవరణలో ఖాళీ ప్రదేశంలో విస్తృతంగా ప్లాంటేషన్ ప్రక్రియ చేపట్టాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణతో పాటు విద్యార్థులకు ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించే పనస, టెకోమా, తెల్ల గన్నేరు మరియు మందారం మొక్కలను విస్తృతంగా నాటాలని ఆదేశించారు. యూనివర్సిటీ ఆవరణ అంతా పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట పాల్వంచ మునిసిపల్ కమిషనర్ సుజాత, మరియు ఇంజనీరింగ్ సిబ్బంది, యూనివర్సిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సుజాతనగర్ మండల కేంద్రంలో మాదిగ ఐక్యవేదిక రెండవ నిర్మాణ సభ

### రెండవసారి అధ్యక్ష కార్యదర్శులుగా వేల్పుల భాస్కర్, గుండేటి వెంకట రాములు





**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ ఆగస్టు 5** సుజాతనగర్ మండల కేంద్రంలో మంగళవారం నాడు మాదిగ ఐక్యవేదిక రెండవ నిర్మాణ సమావేశం ఐక్యవేదిక అధ్యక్షులు వేల్పుల భాస్కర్ అధ్యక్షతన జరిగింది "ఈ కార్యక్రమానికి అతిథిగా అంబేద్కర్ వాది న్యాయవాది మారపాక రమేష్ పాల్గొని మాట్లాడుతూ, మండల స్థాయిలో ఐక్యవేదిక ఏర్పాటు చేసుకోవడం శుభపరిణామం అని ,జాతి సమస్యల పరిష్కారానికి ఐక్యంగా ఉద్యమించడం ఆనందదాయకం అని, అంబేద్కర్ ఆలోచన విధానంలో కొనసాగుతూ రాజ్యాంగ రక్షణ కోసం మహనీయుల ఆశయ వ్యాప్తి కోసం కృషి చేయాలని, జాతి ఐక్యత కోసం మరింత పాటుపడాలని, సమాజంలో రాణించాలంటే తమ పిల్లలకు ఉన్నత విద్యను అందించాలని అన్నారు, మాదిగ జిల్లా నాయకులు చదలవాడ సూరి మాట్లాడుతూ, సమాజంలో మన జాతిపై జరుగుతున్న వివక్షపై పోరాడాలని ,ఆర్థిక రాజకీయ రంగాలలో ఎదగాలని అన్నారు, ఈ కార్యక్రమంలో న్యాయవాది కాటూరి సంజీవరావు ,ఐక్యవేదిక ఉపాధ్యక్షులు కత్తి బాలకృష్ణ ,అంకి శెట్టి రామకృష్ణ ,ఆర్గనైజింగ్ సెక్రటరీ దామెర్ల సర్వేశ్వరరావు ,సహాయ కార్యదర్శులు కేసు పాక వెంకటేశ్వర్లు గుండేటి ఆదినారాయణ ,గౌరవ సలహాదారులు కత్తి వెంకన్న, మురిపిటి రాములు ,కోండ్రు వెంకటేశ్వర్లు ,కాకటి బాబు ,కత్తి కృష్ణ, ప్రత్యేక ఆహ్వానితులు మురిపిటి నాగేష్, మంద రాజు, గుండేటి రాములు, కాకటి తిరుపతయ్య, సిరికొండ ప్రసాద్ , దంసలపూడి నాగరాజు, మండల నాయకులు తోకల వెంకటేశ్వర్లు ,వేల్పుల రాజు, గంగపురి వెంకటేశ్వర్లు, శీల పోగు సురేష్ ,బొజ్జ జాను, గార్ల రవి ,గుండేటి బాలకృష్ణ కాకాటి నరసింహారావు, చర్ల అమృతరావు ,బుట్టి శ్రీను ,చర్ల నవీన్, గార్ల రాజు ,తాళ్లూరి స్వామి దాసు, గుండేటి నాగరాజు ,దామెర్ల తేజ, మంద చంటి ,ఈట వెంకట సాయి, కేసు పాక శ్రీను ,ఇనపనూరి రమేష్, మురిపిటి నాగయ్య ,బుట్టి శ్రీను, సుధాకర్ ,నరసింహారావు, శివ, వేల్పుల సంతోష్ ,కుక్క ముడి ప్రసాద్, తేలూరి ఉదయ్, గుర్రం పవన్ ,కత్తి మనోజ్ ,కవులూరు జగన్ కుక్క ముడి జగదీష్, సాత్విక్ ,కుక్క ముడి ముత్తయ్య, కత్తి తిరుపతిరావు పెడమర్తి శేషు, తదితరులు పాల్గొన్నారు

# వినియోగదారులకు నాణ్యమైన, వేగవంతమైన సేవలు అందించాలి





### అదనపు చార్జీలు వసూలు చేస్తే శాఖపరమైన చర్యలు

### అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె .అనిల్ కుమార్

**తొలి సమయం మహబూబాబాద్ ఆగస్టు 5 :**మంగళవారం కలెక్టరేట్ ప్రధాన సమావేశం మందిరంలో జిల్లాలోని మీసేవ కేంద్రాల నిర్వహకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ఎలాంటి తప్పిదాలకు తావు లేకుండా వినియోగదారులకు అందుబాటులో ఉండే మీసేవ సర్వీసెస్ అందించాలని, అదనపు కలెక్టర్ (రెవెన్యూ ) కె.అనిల్ కుమార్ అన్నారు, వినియోగదారుల నుంచి అదనపు రుసుము వసూళ్లకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు, సర్టిఫికెట్స్ అప్లై చేసేటప్పుడు అప్లోడింగ్ డాక్యుమెంట్స్ అడిగినప్పుడు దానికి సంబంధించిన డాక్యుమెంట్స్ మాత్రమే అప్లోడ్ చేయాలని మీసేవ నిర్వాహకులకు సూచించడం జరిగింది. తప్పుడు డాక్యుమెంట్లకు అప్లోడ్ చేసినట్లయితే లేదా ఎంప్టీ పిడిఎఫ్ అప్లోడ్ చేసిన లేదా ఏదైనా డాక్యుమెంట్ ని మార్ఫింగ్ చేసినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మీ సేవకు వచ్చే దరఖాస్తుదారులతో క్రమశిక్షణతో మాట్లాడాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ కె. అనిల్ కుమార్,సూచించారు. అనాథరైజ్ లొకేషన్స్ లో మీసేవ నిర్వహించినట్లయితే అట్టి మీసే వాళ్లను క్యాన్సిలేషన్ చేయడం జరుగుతుందన్నారు,ఈ సమావేశంలో ఈ డిస్టిక్ మేనేజర్ ప్రశాంత్, రఘుపతి, రాకేష్ శర్మ, అశోక్ కుమార్, అన్ని మండలాల మీసేవ కేంద్రాల నిర్వహకులు పాల్గొన్నారు.







**తొలి సమయం నర్సింహులపేట ఆగస్టు 5 :**మొన్న రాత్రి కురిసిన వర్షానికి నర్సింహులపేట మండలం కొమ్ములవంచ రైట్ కెనాల్ ఆయకట్టు ఒక్కసారి ఉధృతంగా ప్రవహించడంతో జయపురం మరియు బక్క తండా గ్రామపంచాయతీ పరిధిలో కాలువకు గండిపడి సుమారు 10 ఎకరాలు నాటు వేసిన పొలం కొట్టుకుపోవడం జరిగింది... దీంతో వెంటనే అక్కడికి రైతులతో కలిసి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దాసరోజు రాజశేఖర్ గారులి మరియుఇరిగేషన్ డిపార్ట్మెంట్ అధికారులు పరిశీలించి డోర్నకల్ శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ గారి సూచన మేరకు రైతుల సహాయముతో జెసిబి మరియు ట్రాక్టర్ ల తో వెంటనే 36 గంటల్లో లోపు గండి పూడ్చడం జరిగింది ఈ కార్యక్రమాన్ని మొత్తం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దాసరోజు రాజశేఖర్ గారు మరియు ఇరిగేషన్ అధికారులు పరిశీలించడం జరిగింది .. కార్యక్రమంలో శీను, వెంకన్న, బిక్కు రైతులు పాల్గొన్నారు

## యువకుడి సజీవ దహనం.



**తొలి సమయం, ఇల్లందు.ఆగస్టు, 05.**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,వ్యవసాయ భూమికి ద్విచక్ర వాహనంపై వెళ్తూ విద్యుత్ షాక్ తో వాహనంతో సహా మంటలతో దగ్ధమై యువకుడు మృతి చెందిన ఘటన గుండాల మండలంలో చోటుచేసుకుంది.. గుండాల సీఐ రవీందర్ తెలిపిన వివరాల ప్రకారం....శంభుని గూడెం పంచాయితీ వెన్నెలబైలు గ్రామానికి చెందిన పర్సిక రాజు (35) ద్విచక్ర వాహనంపై వ్యవసాయ భూమి వైపు వెళుతున్నాడు మార్గంలో గమనించకుండా ఉన్న విద్యుత్ హై టెన్షన్ తీగల తగలడంతో విద్యుత్ ఘాతం తగలడంతో పాటు ద్విచక్ర వాహనం దగ్ధమై అక్కడికక్కడే మృతి చెందాడు.. విద్యుత్ తీగ ద్విచక్ర వాహనానికి ఆనుకొని ఉండడంతో దద్దమవుతున్న మృతున్ని చూస్తూ కుటుంబ సభ్యులు గ్రామస్తులు రోదిస్తున్న తీరు అందరిని కలిసి వేసిందిమృతునికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నట్టు పోలీసులు.. ఘటనపై పోలీసు విద్యుత్ శాఖ అధికారులు విచారణ చేస్తున్నారు

## అశ్వారావుపేట పేకాట స్థావరం పై పోలీసులు దాడి



**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట ఆగస్టు 5** అశ్వారావుపేట మండలం నారాయణపురం కాలనీలో శివారు లోని పేకాట స్థావరం పై దాడి చేసినట్లు ఎస్సై యయాతి రాజు తెలిపారు. 8 మంది పేకాటరాయుళ్లను అదుపులోకి తీసుకొని రూ. 3,790 నగదు స్వాధీనం చేసుకున్నారు. నిందితులపై కేసులు నమోదు చేశారు. గత నెల 31న పట్టుబడిన 6 మందిపై బైండోవర్ కేసులు నమోదు చేసి తహసీల్దార్ ఎదుట హాజరు పరిచినట్లు పేర్కొన్నారు.

### భద్రాద్రికి అవార్డు రావడం గర్వకారణం కలెక్టర్




**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం ఆగస్టు 5** కేంద్ర ప్రభుత్వం నీతి ఆయోగ్ ఆధ్వర్యంలో చేపట్టిన అస్పిరేషన్ ల్ డిస్టిక్ ప్రోగ్రామ్ లోభాగంగా అమలు చేస్తున్న"సంపూర్ణత అభియాన్ "లో భద్రాద్రి జిల్లాకు అవార్డు రావడం గర్వకారణమని కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మంగళవారం కలెక్టరేట్ లో ఉత్తమ సేవలు అందించిన అధికారులను అభినందించి అవార్డులు ప్రధానం చేశారు.

# గ్రేస్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు బ్యాగ్స్, నోట్ బుక్స్, పరీక్ష సామాగ్రి పంపిణీ




**తొలి సమయం దంతాలపల్లి ఆగస్టు 5 2025:** ఈరోజు దంతాలపల్లి మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల కు గ్రేస్ సర్వీసు సొసైటీ, ఖమ్మం స్వచ్ఛంద సంస్థ చైర్మన్ బిషప్ జాకబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు బ్యాగులు, నోటుబుక్స్, పలకలు ,పెన్నులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రేస్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు శ్రీ వేణు, మురళి రెడ్డి, జాన్ లు సంస్థ చైర్మన్ బిషప్ జాకబ్ ఆదేశానుసారం మండలంలోని ప్రభుత్వ పాఠశాలలైన యుపిఎస్ బిరిసెట్టిగూడెం, వాల్య తండా, ప్రాథమిక పాఠశాల దాట్ల, యుపిఎస్ బొడ్లాడ, దంతాలపల్లి ప్రాథమిక పాఠశాల, పెద్ద ముప్పారం ప్రాథమిక పాఠశాల, రేఖ్య తండా, యుపిఎస్ ఆగపేట, ప్రాథమిక పాఠశాల నిదానపురం లలో మొత్తం 720 మంది విద్యార్థులకు బ్యాగ్స్ , నోట్ బుక్స్ అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి శ్రీ శ్రీదేవి మేడం మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే పిల్లలకు గ్రేస్ స్వచ్ఛంద సంస్థ వారు విద్యార్థులకు అవసరమైన బ్యాగులు ,నోట్ బుక్స్, పెన్నులు , పలకలు అందజేయడం అభినందనీయమన్నారు. స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి తోడ్పడాలన్నారు. విద్యార్థులు స్వచ్ఛంద సంస్థలు వారు ఇచ్చిన మెటీరియల్ నీ సద్వినియోగం చేసుకొని బాగా చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించలనీ అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ గ్రేస్ స్వచ్ఛంద సంస్థ వారికి ధన్యవాదాలు తెలియజేస్తూ , ప్రభుత్వ పాఠశాలల పిల్లలకు సహాయం చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు , ఎంఆర్పి సిబ్బంది ప్రవీణ్, శ్రీ కవిత, షారుణ్, మహేష్ పాల్గొన్నారు.

## కొత్తగూడ మండల నూతన ఎస్సైగా రాజ్ కుమార్

## ఎలాంటి ఫిర్యాదులు ఉన్న నేరుగా పోలీసు స్టేషన్ లో సంప్రదించాలి

## నూతన ఎస్సైగా రాజ్ కుమార్ పిలుపు!




**తొలిసమయం కొత్తగూడ** మండలంలో ఎలాంటి ఫిర్యాదులు ఉన్న నేరుగా పోలీసు స్టేషన్ లో సంప్రదించాలని నూతన ఎస్సై రాజ్ కుమార్ అన్నారు.మంగళవారం మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండల నూతన ఎస్సైగా రాజ్ కుమార్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా నూతన ఎస్సై రాజ్ కుమార్ మాట్లాడుతూ..మండలంలో శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా కృషి చేస్తానని, అదేవిధంగా మండలంలోని ప్రజలందరూ పోలీసు వారికి సహకరించాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలు నిర్వహించే వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.మండల ప్రజా ప్రతినిధులు నూతన ఎస్ఐకి శుభాకాంక్షలు తెలిపారు.ః

## పోస్టల్ వినియోగదారులకు బిగ్ షాక్..

## 50 ఏళ్ల నాటి సర్వీస్‌కు స్వస్తి

భారత తపాలా శాఖ తన 50 ఏళ్లకు పైగా ప్రతిష్టాత్మక సేవను మూసివేస్తున్నట్లు ప్రకటించింది. డిమాండ్‌ను పరిగణనలోకి తీసుకుని భారత తపాలా శాఖ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుత కాలంలో ప్రైవేట్ కొరియర్ కంపెనీల ప్రజాదరణ విపరీతంగా పెరుగుతున్నందున..భారత తపాలా శాఖ తన 50 ఏళ్లకు పైగా ప్రతిష్టాత్మక సేవను మూసివేస్తున్నట్లు ప్రకటించింది. సెప్టెంబర్ 1 నుండి భారత తపాలా శాఖ రిజిస్టర్డ్ పోస్ట్‌ను పూర్తిగా మూసివేసి, స్పీడ్ పోస్ట్ సర్వీస్‌లో విలీనం చేస్తుంది. డిమాండ్‌ను పరిగణనలోకి తీసుకుని తపాలా శాఖ తీసుకున్న ఈ నిర్ణయం చాలా అవసరం. అయితే, రిజిస్టర్డ్ మార్గాల ద్వారా మెయిల్ పంపే లక్షలాది మంది పౌరులకు, ఇది కేవలం ఒక సేవ ముగింపు మాత్రమే కాదు.. ఒక శకం ముగింపు. ఎందుకంటే వృద్ధులకు ఈ సేవతో తీపి, చేదు జ్ఞాపకాలు ముడిపి ఉన్నాయి.ఈ సేవ లక్షలాది మంది ప్రజల జీవితాల్లో అంతర్భాగం. రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా పోస్ట్‌మ్యాన్ ఉద్యోగ ఆఫర్లు, లీగల్ నోటీసులు, ప్రభుత్వ నోటిఫికేషన్‌లు లేదా ఏదైనా అభినందన లేఖను వారి ఇళ్లకు అందించేవాడు. ఇది కొన్నిసార్లు ప్రజలకు ఆనందాన్ని, కొన్నిసార్లు దుఃఖాన్ని తెచ్చిపెట్టింది. ప్రైవేట్ కొరియర్ యాప్‌లు, ప్రస్తుతం నడుస్తున్న ట్రక్కింగ్ సేవలను ఉపయోగించే నేటి తరానికి ఈ మార్పు చిన్నవిషయంగా అనిపించవచ్చు. కానీ మన తల్లిదండ్రుల తరం ప్రజలు ఈ సేవతో భావోద్వేగపరంగా అనుబంధించి ఉంది.

భారత పోస్టల్ డిపార్ట్‌మెంట్ రిజిస్టర్డ్ పోస్ట్‌ను స్పీడ్ పోస్ట్ సర్వీస్‌తో విలీనం చేయాలని నిర్ణయించింది. ఈ ఏకీకరణ వెనుక ప్రధాన కారణాలు కార్యకలాపాలను క్రమబద్ధీకరించడం, మెరుగైన ట్రాకింగ్ సౌకర్యాలు, కస్టమర్ సౌలభ్యం అని ప్రభుత్వం చెబుతోంది. పోస్టల్ డిపార్ట్‌మెంట్ ఈ నిర్ణయం తర్వాత ఇప్పుడు సామాన్యుల జేబు కూడా తీవ్రంగా ప్రభావితమవుతుంది. ఒకవైపు రిజిస్టర్డ్ సర్వీస్ నమ్మదగినది. అలాగే చౌకగా ఉండేది. ఇప్పుడు దానిని ఖరీదైన స్పీడ్ పోస్ట్ సర్వీస్‌గా మార్చారు.

ఎప్పటి నుంచి అమలు:

ఈ ప్రతిపాదనను సెప్టెంబర్ 1 నుండి అధికారికంగా అమలు చేయాలని పోస్టల్ శాఖ కార్యదర్శి, డైరెక్టర్ జనరల్ సూచనలు ఇచ్చారు. అన్ని ప్రభుత్వ విభాగాలు, కోర్టులు, సంస్థలకు సెప్టెంబర్ ముందు దీని గురించి తెలియజేస్తుంది. రిజిస్టర్డ్ పోస్ట్ అన్ని మార్గదర్శకాలను జూలై 31 నాటికి సవరించాలి. ఇందులో మానవ ఆపరేషన్ ప్రక్రియ, శిక్షణా సామగ్రి, సాంకేతిక పత్రాలు మొదలైనవి ఉన్నాయి. రిజిస్టర్డ్ పోస్ట్ లేదా రసీదు ద్యూతో రిజిస్టర్డ్ పోస్ట్ వంటి పదాలు ఇప్పుడు స్పీడ్ పోస్ట్‌గా మారనున్నాయి.

ఈ సేవ ఎప్పుడు ప్రారంభమైంది?

పోస్టల్ శాఖ ఈ రిజిస్టర్డ్ సేవ బ్రిటిష్ కాలం నాటిది. ఆ సమయంలో ఈ రిజిస్టర్డ్ పోస్టుల ద్వారా వచ్చే పోస్టులను కోర్టులలో సాక్ష్యంగా సమర్పించవచ్చు. ప్రభుత్వ విభాగాలు, బ్యాంకులు, కోర్టులు, విద్యా సంస్థలు ఈ రిజిస్టర్డ్ పోస్టల్ వ్యవస్థను పూర్తిగా ఉపయోగించుకున్నాయి. ఆ సమయంలో కూడా ఈ సేవ పత్రాల భద్రత, సకాలంలో డెలివరీ, చట్టపరమైన ఆధారాలకు ప్రసిద్ధి చెందింది. ఈ సేవ నమ్మకానికి చిహ్నం.

డిమాండ్‌ను పరిగణనలోకి తీసుకుని భారత తపాలా శాఖ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుత కాలంలో ప్రైవేట్ కొరియర్ కంపెనీల ప్రజాదరణ విపరీతంగా పెరుగుతున్నందున ఇ-కామర్స్ రాక వినియోగదారుల అవగాహనలను మార్చివేసింది. దీని దృష్ట్యా, రిజిస్టర్డ్ పోస్ట్‌ను స్పీడ్ పోస్ట్‌తో విలీనం చేయాలని భావించింది. అయితే రిజిస్టర్డ్ మార్గాల ద్వారా పోస్ట్ పంపే లక్షలాది మంది పౌరులకు ఇది కేవలం ఒక సేవ ముగింపు మాత్రమే కాదు, ఒక శకం ముగింపు కూడా.

# కాలేశ్వరం కమిషన్, కాంగ్రెస్ పార్టీ కమిషన్ గా పని చేసింది...

## - మాజీ మంత్రి రెడ్యానాయక్



**తొలి సమయం మరిపెడ మండలం ఆగస్టు 5 2025:** మరిపెడ మండల కేంద్రంలో మాజీ మంత్రి రెడ్యా నాయక్ మీడియా సమావేశం మాట్లాడుతూబీఆర్ఎస్ పార్టీని బధనాం చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుంది చేస్తుందని,కాళేశ్వరం కమీషన్ కాంగ్రెస్ పార్టీ కమిషన్ గా పనిచేస్తుందనిపీసీ ఘోష్, కాంగ్రెస్ కార్యకర్తలాగ పనిచేసి, కాంగ్రెస్ లీడర్లు మాట్లాడిన విషయాలనే రిపోర్టులో పొందు పరిచాడని,కెసిఆర్ ఆధ్వర్యంలో కట్టిన కాళేశ్వరం ప్రాజెక్ట్ ను నీరు గార్చి లక్ష ఎకరాలను ఎండ బట్టే కుట్రకు తెర లేపారు,

తెలంగాణ రైతాంగం పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్త శుద్ధి లేదు.వర్షాలు లేక పంటలు ఎండుతున్న ,కనీసం రైతులకు సాగు నీరు ఇవ్వాలన్న సోయి లేకుండా ప్రభుత్వం పని చేస్తుందని ఆరోపించారు.తెలంగాణ ప్రజలకు ఇచ్చిన 420 హామీల అమలు ఇంకా చేయలేదు..ఎన్నికల్లో గెలిచేందుకు కాంగ్రెస్ పార్టీ అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి, 20 నెలలు అయినా కూడా అమలు చేయలేదు,రైతులకు 100శాతం ఋణ మాఫీ చేస్తామని చెప్పి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశాక చేతులెత్తేసిందికాంగ్రెస్ ప్రభుత్వం.బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తామని చెప్పి అధికారంలో కి వచ్చి బీసీలను మభ్య పెట్టే విధంగా డిల్లీ లో ధర్నా లు అంటూ నాటకాలు చేస్తున్నారు..మహిళలకు 2500 ఇస్తామని చెప్పి ఇంతవరకు ఇచ్చిన దిక్కులేదు గాని కోటి మహిళలను కోటీశ్వరులను చేస్తాడటని హేళన చేశారు,గ్రామాల్లో కనీస సౌకర్యాలను కాంగ్రెస్ ప్రభుత్వం కల్పించలేక పోతుందని ఆరోపించారు,స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకుండా గ్రామాల అభివృద్ధి నీ కాంగ్రెస్ ప్రభుత్వం కుంటు పడేలా చేస్తుంది.గ్రామాల్లో వీధి లైట్లు పెట్టించలేని స్థితిలో ఈ ప్రభుత్వం ఉన్నది.గ్రామ పంచాయతీలకు గత ప్రభుత్వం ఇచ్చిన ట్రాక్టర్ లకు డీజిల్ లేక కలెక్టర్ లు స్వాధీన పరుచుకొని దుస్థితికి తీసుకొచ్చారు.జాబ్ క్యాలెండర్ పేరిట నిరుద్యోగులను మభ్య పెట్టీ చేతులెత్తేసింది కాంగ్రెస్ ప్రభుత్వం.ప్రతి పనికి 10శాతం కమిషన్ వసూళ్లు చేసేది కాంగ్రెస్ ప్రభుత్వం కాదా అని ఆరోపించారు,రాబోయే స్థానిక ఎన్నికల్లో బీ ఆర్ ఎస్ పార్టీ అత్యధిక స్థానాలు గెలిచి సత్తా చాటుతాం అన్నారు.

# 108 మంది వలస లంబాడీల క్యాస్ట్ సర్టిఫికెట్స్ రద్దు చేసిన ఆదివాసి సంక్షేమ పరిషత్..



**తొలి సమయం ఆదిలాబాద్ ఆగష్టు 05:** మహారాష్ట్ర నుంచి వలస వచ్చిన 108 మంది లంబాడాలను క్యాస్ట్ సర్టిఫికెట్లు రద్దు చేపించి నట్లు, ఆదివాసీ సంక్షేమ పరిషత్ ఆసిఫాబాద్ జిల్లా అధ్యక్షులు సెడ్మకి రామారావు ఓ ప్రకటన ద్వారా తెలియ జేసారు, గాదిగూడ మండల తహసీల్దారు కు మహారాష్ట్ర నుండి వలస వచ్చిన అదారాలతో కూడిన డాక్యుమెంట్స్ అందించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వలస లంబాడాల క్యాస్ట్ రేషన్ కార్డులను రద్దు చేయాలని డిమాండ్ చేసారు. వలస లంబాడీల క్యాస్ట్ మరియు రేషన్ కార్డు రద్దు చేయడల ఉద్యమం తీవ్రతరం చేస్తామని ఆదివాసి సంక్షేమ పరిషత్ హెచ్చరిక చేసిందన్నారు, సానుకూలంగా స్పందించిన గాదిగూడ రెవెన్యూ అధికారులు ఆదారాలు ఉంటే తప్పకుండ క్యాస్ట్ సర్టిఫికెట్స్ రద్దు చేస్తామని అన్నాట్లు తెలియజేశారా అటునుంచి వచ్చిన లంబాడాలు ఆదివాసీలు కాదని,సుప్రీంకోర్టు జడ్జిమెంట్ వచ్చేవరకు వలస లంబాడీల క్యాస్ట్ సర్టిఫికెట్స్ పై పరిశీలన చేసి దాదాపు 50శాతం లంబాడాల తొలిగించవచ్చును అనే అంచనాలు ఉన్నాయని అన్నారు ఈ కార్యక్రమంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ జిల్లా అధ్యక్షులు భీమ్రావు గౌరవ అధ్యక్షులు కుమ్రం జైతూ ఆదివాసి సంక్షేమ పరిషత్ జిల్లా ఉపాధ్యక్షులు అర్కా ఉమేష్ ఆదివాసి సంక్షేమ పరిషత్తు జిల్లా నాయకులు మడవి బాపూరావు ఆదివాసి సంక్షేమ పరిషత్ జిల్లా నాయకులు కుంరం శంకర్ ఆదివాసి సంక్షేమ పరిషత్ గాదిగూడ మండల ప్రధాన కార్యదర్శి ఆర్క గోవింద్ గాదె గూడ మండల సహాయ కార్యదర్శి మరియు గాదిగూడ మండల వాసులు పాల్గొన్నారు

# ఇది రైలు కాదు.. పట్టాలపై నడిచే శీష్‌మహల్..

# ఒక్క టికెట్ ధర రూ.21లక్షలు.. !

ఇది రైలు కాదు.. పట్టాలపై నడిచే శీష్‌మహల్.. ఒక్క టికెట్ ధర రూ.21లక్షలు.. ! అందులో ఎక్కితే ఉంటుందీ..

ఎక్స్‌ప్రెస్ రైల్లో రెండు రెస్టారెంట్లు కూడా ఉన్నాయి. వాటి పేరు మోర్ మహల్, రంగ్ మహల్. ఈ రెస్టారెంట్లలో రాయల్ ఫుడ్ నుండి ఇండియన్, ఫారిన్, కాంటినెంటల్, మేవారీ వరకు అన్ని రకాల ఆహార పదార్థాలు వడ్డిస్తారు. ఆహారాన్ని వడ్డించడానికి 24 క్యారెట్ల బంగారు పూత పూసిన పాత్రలను ఉపయోగిస్తారు. ఈ రైలులో బాత్రూమ్ నుండి షవర్ తో బెడ్ రూమ్, మినీ బార్, లైవ్ టీవీ మొదలైన అన్ని సౌకర్యాలు ఉన్నాయి. ఈ రైలులో%భారతదేశంలో ప్రతిరోజూ వేలాది రైళ్లు పట్టాలపై నడుస్తాయి. ఆ రైలు ఛార్జీ ఆయా కోచ్‌ను బట్టి వసూలు చేయబడుతుంది. కొన్ని ఛార్జీలు వందలలో, మరికొన్ని వేలలో ఉంటాయి. కానీ, ఈరోజు మనం మాట్లాడుకోబోయే రైలు ఛార్జీ లక్షల్లో ఉంటుంది. అంత డబ్బుతో మీరు ఒక ఫ్లాట్ లేదా లగ్జరీ కారు కొనుక్కోవచ్చు. కానీ, ఇంత భారీగా ఛార్జీలు వసూలు చేస్తున్నారంటే.. ఈ రైలులో ఏదో ప్రత్యేకత ఉండాలి. అవును మీ డౌట్ నిజమే.. ఈ రైలులో మీరు రాజులు, మహారాజుల అనుభూతిని పొందుతారు. ఇది భారతదేశంలోని అత్యంత ఖరీదైన రైళ్లలో ఒకటి. ప్రయాణ సమయంలో ప్రయాణీకులకు అందించే విలాసవంతమైన సౌకర్యాలు అంతలా ఉంటాయి. కాబట్టి.. ప్రజలు కూడా ఖర్చు ఎక్కువైనా సరే.. సంతోషంగా లక్షల్లో చార్జీలు చెల్లించడానికి సిద్ధపడుతున్నారు.

భారతదేశంలోని ఈ రైలు ఛార్జీలు ఫైవ్ స్టార్ హోటళ్ల ఛార్జీలతో పోటీపడతాయి. భారతదేశంలో అత్యంత ఖరీదైన రైలు పేరు ‘మహారాజా ఎక్స్‌ప్రెస్’ పేరుతో ఉంది. దాని అద్దె వేలల్లో కాదు, లక్షల రూపాయల్లో ఉంటుంది. రైలులో విలాసవంతమైన ప్రయాణం మీకు మహా రాజులా అనుభూతిని కలిగిస్తుంది.రైలు ప్రయాణంలో ప్రజలకు విలాసవంతమైన అనుభూతిని అందించడానికి 2010 సంవత్సరంలో మహారాజా ఎక్స్‌ప్రెస్ ప్రారంభించబడింది. ఈ రైలులో 23 కోచ్‌లు ఉన్నాయి. కానీ, 88 మంది ప్రయాణికులు మాత్రమే ప్రయాణించగలరు. దీన్ని బట్టి రైలులో ప్రయాణీకుల సౌకర్యం, శ్రేయస్సుపై ఎంత శ్రద్ధ చూపబడుతుందో మీరు ఊహించవచ్చు. రైలును ఒక రాజభవనంలా అలంకరించారు. రాజ శైలి కుర్చీలు, టేబుళ్లు, పడకలు, ఆహారం, కావాల్సిన అన్ని రకాల డ్రింక్స్ కోసం ఏర్పాట్లు ఉన్నాయి.మహారాజా ఎక్స్‌ప్రెస్ రైల్లంటే.. పట్టాలపై నడుస్తున్న రాయల్ హోటల్‌లా ఉంటుంది. దీనిలో ఆన్‌బోర్డ్ రెస్టారెంట్, డీలక్స్ క్యాబిన్, జూనియర్ సూట్, లాంజ్ బార్ వంటి అన్ని సౌకర్యాలు ఉన్నాయి. ఈ రైలులో %బాజు% టీవీ, అంతర్జాతీయ కాలింగ్, ఇంటర్నెట్, ఎలక్ట్రానిక్ లాకర్, అల్మారా, వేడి, చల్లటి నీటితో కూడిన ప్రైవేట్ బాత్రూమ్ వంటి సౌకర్యాలు కూడా ఉన్నాయి.మహారాజా ఎక్స్‌ప్రెస్‌లో రెండు రెస్టారెంట్లు కూడా ఉన్నాయి. వాటి పేరు మోర్ మహల్, రంగ్ మహల్. ఈ రెస్టారెంట్లలో రాయల్ ఫుడ్ నుండి ఇండియన్, ఫారిన్, కాంటినెంటల్, మేవారీ వరకు అన్ని రకాల ఆహార పదార్థాలు వడ్డిస్తారు. ఆహారాన్ని వడ్డించడానికి 24 క్యారెట్ల బంగారు పూత పూసిన పాత్రలను ఉపయోగిస్తారు.ఈ రైలులో ప్రెసిడెన్షియల్ సూట్, డీలక్స్, డీలక్స్ క్యాబిన్, జూనియర్ సూట్, సూట్ వంటి అనేక ఎంపికలు ఉన్నాయి. ఈ రైలులో బాత్రూమ్ నుండి షవర్ తో బెడ్ రూమ్, మినీ బార్, లైవ్ టీవీ మొదలైన అన్ని సౌకర్యాలు ఉన్నాయి. ఈ రైలులో లైవ్ టీవీ, ఎయిర్ కండిషనర్లు, బయటి దృశ్యాన్ని ఆస్వాదించడానికి పెద్ద కిటికీలు ఉన్నాయి.ఈ రైలు ఎనిమిది రోజుల్లో తాజ్ మహల్, ఖజురాహో దేవాలయాలు, రణతంబోర్, వారణాసిలోని స్నాన ఘాట్‌లతో సహా దేశంలోని అనేక ముఖ్యమైన ప్రదేశాలకు మిమ్మల్ని తీసుకెళుతుంది. ప్రస్తుతం ఈ రైలు దేశంలోని నాలుగు వేర్వేరు మార్గాల్లో నడుస్తుంది. మీకు నచ్చిన మార్గాన్ని మీరు ఎంచుకోవచ్చు. ఈ రైలును నిర్వహిస్తుంది.సహజంగానే, రాజులు, మహారాజుల వంటి సౌకర్యాలు కల్పిస్తే అద్దె కూడా ఎక్కువగా ఉంటుంది. రైలు రూట్, క్యాబిన్ తరగతిపై ఛార్జీ ఆధారపడి ఉంటుంది. ఢిల్లీ-ఆగ్రా-రణతంబోర్-జైపూర్ ఢిల్లీ మార్గంలో మహారాజా ఎక్స్‌ప్రెస్‌కు అత్యంత చౌకైన టికెట్ డబుల్ ఆక్యుపెన్సీ డీలక్స్ క్యాబిన్, దీనికి మీరు రూ. 4,13,210 చెల్లించాలి. ఇది కాకుండా, జూనియర్ సూట్ కోసం రూ. 4,39,400, సూట్ కోసం రూ. 6,74,310, ప్రెసిడెన్షియల్ సూట్ కోసం రూ. 11,44,980 చెల్లించాలి.అదేవిధంగా, ఢిల్లీ-జైపూర్-రణతంబోర్-ఫతేపూర్ సిక్రీ-ఆగ్రా-ఖజురహో-వారణాసి-ఢిల్లీ మార్గంలో, డీలక్స్ క్యాబిన్ ఛార్జీ రూ. 6,54,880, జూనియర్ సూట్ ఛార్జీ రూ. 8,39,930, సూట్ ఛార్జీ రూ. 12,24,410, ప్రెసిడెన్షియల్ సూట్ ఛార్జీ రూ. 21,03,210 వరకు ఉంది. వివిధ మార్గాల్లో ఛార్జీలు భిన్నంగా ఉంటాయి. ఈ రైలు టిక్కెట్లు బుక్ చేసుకోవడానికి, మీరు మహారాజా ఎక్స్‌ప్రెస్ అధికారిక వెబ్‌సైట్‌ను సందర్శించాలి.



# యవ్వనాన్ని ప్రసాదించే దివ్యమైన ఔషదం..

# అన్ని వ్యాధులకూ ఒకే ఆన్సర్ అశ్వగంధ..

నేటి బిజీ లైఫ్‌లో మన శరీరం అనేక రకాల మానసిక, శారీరక ఒత్తిళ్లను ఎదుర్కొంటుంది. అటువంటి పరిస్థితిలో, మన ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి. ఈ సవాళ్లతో పోరాడే శక్తిని మన శరీరానికి అందించే అశ్వగంధ ఒక సూపర్ ఫుడ్.
అశ్వగంధ శక్తి స్థాయిలను పెంచుతుంది. రోగనిరోధక శక్తిని బలపరుస్తుంది. దీన్ని రోజూ తీసుకోవడం వల్ల అలసట, ఒత్తిడి, వ్యాధులతో పోరాడవచ్చు. ఆరోగ్యకరమైన జీవితం కోసం మీ ఆహారంలో అశ్వగంధను చేర్చుకోండి.
అశ్వగంధ అనేది చాలా సంవత్సరాలుగా ఉపయోగించబడుతున్న ఒక అద్భుతమైన మూలిక. ఇది ఆరోగ్యానికి అనేక ప్రయోజనాలను అందిస్తుంది. అశ్వగంధ తీసుకోవడం వల్ల కలిగ్గి లాభాలు గురించి ఇక్కడ తెలుసుకుందాం.



అశ్వగంధను ఎలా ఉపయోగించాలి
అశ్వగంధ పొడి: మీరు ప్రతిరోజూ 1–2 గ్రాముల అశ్వగంధ పొడిని పాలలో కలిపి తీసుకోవచ్చు.
అశ్వగంధ కషాయం: అశ్వగంధ, దాల్చిన చెక్క, తులసిని నీటిలో మరిగించి కషాయాలను తయారు చేయండి.
అశ్వగంధ టీ: అశ్వగంధ పొడితో కూడిన టీ మార్కెట్‌లో సులభంగా దొరుకుతుంది.
అశ్వగంధ తైలం: అశ్వగంధ నూనెతో మర్దన చేయడం కూడా మేలు చేస్తుంది.
అశ్వగంధ పాలు: అశ్వగంధ పొడితో పాలను తినండి.
అశ్వగంధ మిఠాయి: మార్కెట్‌లో లభించే అశ్వగంధ మిఠాయిని తినండి.
అశ్వగంధ చాలా ప్రయోజనకరమైన మూలిక..
ఒత్తిడి ఉపశమనం: అశ్వగంధ ఒక సహజ అడాప్టోజెన్, ఇది శరీరం ఒత్తిడిని ఎదుర్కోవటానికి, మానసిక ఒత్తిడిని తగ్గిస్తుంది.
బలం, శక్తి: ఇది శారీరక, మానసిక శక్తిని పెంచడంలో సహాయపడుతుంది, తద్వారా అలసట, బలహీనతను నివారిస్తుంది.
ఇమ్యూనిటీ బూస్టర్: అశ్వగంధ రోగనిరోధక శక్తిని పెంచుతుంది, తద్వారా అంటువ్యాధులు, వ్యాధుల నుండి రక్షిస్తుంది.
హార్మోన్ బ్యాలెన్స్: అశ్వగంధ ముఖ్యంగా మహిళల్లో హార్మోన్ల అసమతుల్యతను సమతుల్యం చేస్తుంది.పురుషులలో టెస్టోస్టెరాన్‌ను పెంచుతుంది.
కీళ్ల నొప్పులు: ఇది కీళ్లలో వాపు, నొప్పి నుండి ఉపశమనాన్ని అందిస్తుంది.



గుండె ఆరోగ్యం: అశ్వగంధ రక్తపోటు, కొలెస్ట్రాల్‌ను సమతుల్యంగా ఉంచుతుంది. అశ్వగంధ రక్తపోటు, కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో సహాయపడుతుంది.
నిద్రలేమి సమస్యకు.. మీరు నిద్రలేమితో ఇబ్బంది పడుతుంటే, మీరు అశ్వగంధ పొడిని తీసుకోవాలి. ఇది ఒత్తిడిని తగ్గించి మంచి నిద్రను పొందేందుకు సహాయపడుతుంది.అశ్వగంధ పొడిని పాలలో కలిపి రాత్రి పడుకునే ముందు తాగండి.. ఇది మేలు చేస్తుంది.
కీళ్ల నొప్పుల సమస్యకు.. మీరు కీళ్ల నొప్పులు లేదా వాపులతో బాధపడుతున్నప్పటికీ, మీరు అశ్వగంధ పొడిని తీసుకోవాలి.
రోగనిరోధక శక్తి పెంచేందుకు.. మీ రోగనిరోధక శక్తి బలహీనంగా ఉన్నప్పటికీ, మీరు తరచుగా అనారోగ్యంతో బాధపడుతున్నప్పటికీ, మీరు అశ్వగంధ పొడిని తీసుకోవాలి. దీనితో మీరు అనేక వ్యాధులను నివారించవచ్చు.

## జీడిపప్పు పాలు ఎప్పుడైనా తాగారా?

## దీనితో ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు..



**జీడీపప్పు పాలు తయారీ విధానం:** ముందుగా జీడిపప్పును పాన్‌లో వేసి దోరగా వేయించుకోవాలి. అవి చల్లారక మిక్సీ గిన్నెలో వేసుకుని తగనని నీళ్లు చేసుకుని మెత్తగా పేస్ట్‌లా గ్రైండ్ చేసుకోవాలి. తర్వాత దాన్ని మెత్తటి క్లాత్‌లో కి మార్చుకుని తగనన్ని నీళ్లు పోసుకుంటూ వడకట్టుకుంటే జీడిపప్పు పాలు రెడీ అయిపోతుంది. ఈ పాలన డైరీ పాలలానే టీ, కాఫీ, ఫుడ్ ప్రొడక్ట్స్ లో కూడా వాడుకోవచ్చని ఆహార నిపుణులుచెబుతున్నారు.అలాగేజీడిపప్పుపాలవల్లకలిగేఆహార ప్రయోజనాలను తెలుసుకుందాం.
**గుండె ఆరోగ్యం మెరుగు:** జీడిపప్పు పాలలో మోనో అన్‌శాచురేటెడ్, పాలీఅన్‌శాచురేటెడ్ ఫ్యాటీ యాసిడ్స్ ఉంటాయి. అందువల్ల ఇది అద్భుతమైన గుండె ఆరోగ్యాన్ని ప్రోత్సహిస్తుంది. జీడిపప్పు పాలలో మెగ్నీషియం, పొటాషియం కూడా ఉంటుందని.. ఈ రెండూ గుండె జబ్బులను నివారించడంలో సాయం చేస్తుందని వైద్య నిపుణులు చెబుతున్నారు.
**బరువు తగ్గుదల:** జీడిపప్పు ఎక్కువగా తీసుకుంటే బరువు పెరుగుతారు. పరిమితంగా తింటే బరువు తగ్గేందుకు దోహదపడుతుంది. కొలెస్ట్రాల్‌ను తగ్గించేందుకు.. మీ గుండెను ఆరోగ్యంగా ఉంచేందుకు సహాయపడే ప్రయోజనకరమైన కొవ్వులను ఇది అందిస్తుంది. అలాగే జీడిపప్పు పాలలో ఎల్–అర్జినైన్‌తో సహా మొక్కల ఆధారిత ప్రొటీన్లు పుష్కలంగా ఉంటాయి. ఇది వాస్కులర్ సర్క్యులేషన్, రియాక్టివిటీని మెరుగుపరుస్తుంది.
**కళ్లకు మంచిది:** జీడిపప్పు పాలను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల కళ్ల ఆరోగ్యానికి మంచిది. ఇది కళ్ళలో ఫ్రీ రాడికల్స్ వల్ల సెల్యులార్ దెబ్బతినకుండా నిరోధిస్తుంది. జీడిపప్పులో ఉండే జియాక్సంతిన్, లుటీన్ అనే యాంటీఆక్సిడెంట్లు కంటి ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి.
**మెరుగైన రోగనిరోధక శక్తి:** జీడిపప్పు పాలలో జింక్, యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడతాయి. అలాగే అధిక యాంటీఆక్సిడెంట్ కంటెంట్ కారణంగా.. జీడిపప్పు పాలు శరీరంలోని వాపు ప్రక్రియలను తగ్గిస్తుంది.
**ఎముకలకు బలం:** జీడిపప్పు పాలను రెగ్యులర్‌గా మీ డైట్‌లో చేర్చుకుంటే.. విటమిన్ కే లోపాన్ని నివారించవచ్చు. అలాగే, కాల్షియం వంటి ఇతర అవసరమైన పోషకాలతో జత చేసినప్పుడు, విటమిన్ కే ఎముక సాంద్రత నిర్వహణను ప్రోత్సహిస్తుంది. ఇది దృఢమైన ఎముకలకు దోహదపడుతుంది.

# ప్రతి అమ్మాయి 25 ఏళ్ల తర్వాత ఈ ఆహారాలు తప్పక తీసుకోవాలి.. లేదంటే మునుముందు ఆ సమస్యలు తప్పవు

ఆడ పిల్లలు కౌమార దశలో ఆరోగ్య ఆహారం తీసుకోకుంటే జీవితాంతం అనారోగ్య సమస్యలు వెంటాడుతాయి. ముఖ్యంగా 25 ఏళ్ల వయస్సులో చదువు, వృత్తి, వివాహం మొదలైనవన్నీ వారి జీవితంలో ముఖ్యమైన భాగంగా మారతాయి. ఈ వయసులో కొందరు అమ్మాయిలు మాస్టర్స్ డిగ్రీ చదివితే, మరికొందరేమో ఉద్యోగాలు చేస్తుంటారు. మరికొందరు పోటీ పరీక్షలకు సిద్ధమవుతుంటారు. బిజీ లైఫ్‌లో పోషకాహారానికి దూరం అవుతుంటారు. ఈ వయసులో అమ్మాయిల ఆరోగ్యాన్ని మంచి..
ఆడ పిల్లలు కౌమార దశలో ఆరోగ్య ఆహారం తీసుకోకుంటే జీవితాంతం అనారోగ్య సమస్యలు వెంటాడుతాయి. ముఖ్యంగా 25 ఏళ్ల వయస్సులో చదువు, వృత్తి, వివాహం మొదలైనవన్నీ వారి జీవితంలో ముఖ్యమైన భాగంగా మారతాయి. ఈ వయసులో కొందరు అమ్మాయిలు మాస్టర్స్ డిగ్రీ చదివితే, మరికొందరేమో ఉద్యోగాలు చేస్తుంటారు. మరికొందరు పోటీ పరీక్షలకు సిద్ధమవుతుంటారు. బిజీ లైఫ్‌లో పోషకాహారానికి దూరం అవుతుంటారు. ఈ వయసులో అమ్మాయిల ఆరోగ్యాన్ని మంచి స్థితిలో ఉంచడానికి, హార్మోన్ల సమతుల్యతను కాపాడుకోవడానికి, ఎనర్జిటిక్‌గా ఉండటానికి పోషకాహారం తీసుకోవాలి. పీరియడ్స్, మూడ్ స్వింగ్స్ నుంచి కూడా రక్షిస్తుంది. అమ్మాయిల ఆరోగ్యం పదిలంగా కాపాడుకోవడానికి 25 ఏళ్ల తర్వాత ఏయే ఆహారం తీసుకోవాలో పోషకాహార నిపుణులు సూచిస్తున్నారు. అవేంటో తెలుసుకుందాం..
**ఆరోగ్యకరమైన కార్బోహైడ్రేట్లు...** కార్బోహైడ్రేట్లు శక్తిని ఇవ్వడంలో కీలక పాత్ర పోషిస్తాయి. స్త్రీలలో కండరాల కంటే కొవ్వు కణాలు ఎక్కువగా ఉంటాయి. దీని కారణంగానే వారు బరువు త్వరగా పెరుగుతారు. శారీరక శ్రమ చేసేవారిలో కొవ్వు వేగంగా పెరగదు. శరీరాన్ని శక్తివంతంగా ఉంచడానికి కాంప్లెక్స్ పిండి పదార్థాలు తీసుకోవాలి. కాంప్లెక్స్ పిండి పదార్థాలు తృణధాన్యాలు, వోట్స్, హెూల్ వీట్ పాస్తాలో సమృద్ధిగా ఉంటాయి.
**ఆరోగ్యకరమైన కొవ్వులు...** శరీరానికి ఆరోగ్యకరమైన కొవ్వు కూడా అవసరం. అసంతృప్త కొవ్వు ఆరోగ్యకరమైనదిగా పరిగణించబడుతుంది. సాల్మన్ ఫిష్, బాదం, వాల్‌నట్స్, ఇతర నట్స్, ఆలివ్ ఆయిల్, ఫిష్ ఆయిల్‌లో అసంతృప్త కొవ్వులు ఉంటాయి.
ఆరోగ్యకరమైన కొవ్వులు తీసుకోవడం వల్ల శరీరంలో సెరొటోనిన్ అనే హ్యాపీ హార్మోన్ స్థాయి పెరుగుతుంది. ఇది మనసు సంతోషంగా ఉండేలా చేస్తుంది. దీనితో పాటు రక్త ప్రవాహాన్ని మెరుగుపరుస్తుంది. గుండె ఆరోగ్యాన్ని కూడా కాపాడుతుంది. చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది. ఎముకల నొప్పిని నివారిస్తుంది.
**ఐరన్...** సాధారణంగా అమ్మాయిలలో పీరియడ్స్ కారణంగా ఐరన్ లోపం ఎక్కువగా కనిపిస్తుంది. కాబట్టి వారు ఐరన్ రిచ్ ఫుడ్స్ తీసుకోవాలి. బీట్‌రూట్, ఉసిరి, పాలకూర, దానిమ్మ వంటి వాటిల్లో ఐరన్ పుష్కలంగా ఉంటుంది.
**ఫైబర్..** ఫైబర్ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. సగానికి పైగా వ్యాధులు



జీర్ణక్రియ సరిగా జరగకపోవడం వల్లనే వస్తాయి. చాలా మంది పచ్చి కూరగాయలు లేదా సలాడ్ తినడం ఇష్టపడరు. అయితే మీ ఆరోగ్యం బాగుండాలంటే పచ్చి కూరగాయలను తప్పకుండా తినండి. ఆడపిల్లల ఆరోగ్యానికి చాలా ముఖ్యమైన ఫైబర్ వీటిలో చాలా ఉంటాయి.

# మైండ్ చురుగ్గా ఉండేందుకు అద్భుతమైన ప్రాణాయామం..

ఈ ప్రాణాయామం మానసిక ఆరోగ్యాన్ని పెంపొందిస్తుంది. ఒత్తిడిని తగ్గిస్తుంది. అలాగే నాడీ వ్యవస్థను శాంతపరుస్తుంది. దీని రెగ్యులర్ అభ్యాసం అధిక రక్తపోటు, నిద్రలేమి, మైగ్రేన్, ఒత్తిడి, కోపం, మానసిక రుగ్మతల నుంచి ఉపశమనాన్ని అందిస్తుంది. అలాగే ఇది సహనం, మానసిక ప్రశాంతత, నిర్ణయం తీసుకునే సామర్థ్యం, ఏకాగ్రతను పెంపొందించడంలో సహాయపడుతుంది. ఈ ప్రాణాయామం చేయడానికి.. వర్షం కారణంగా వాతావరణం మళ్లీ మారిపోయింది. వర్షాకాలం వచ్చినప్పుడల్లా చాలా మందిలో మూడ్ మారిపోతుంది. చాలా మందికి ఈ సమయంలో పనిలో నీరసంగా, సోమరితనంగా అనిపిస్తుంది. ఈ కాలంలో ప్రజల కార్యకలాపాలు తగ్గుతాయి. అలాంటప్పుడు మిమ్మల్ని మీరు చురుకుగా ఉంచుకోవడం చాలా కష్టం. శారీరక శ్రమ లేకపోవడం కూడా ఆరోగ్యానికి హాని కలిగిస్తుంది. అటువంటి పరిస్థితిలో కొన్ని సాధారణ ప్రాణాయామం మీరు చురుకుగా ఉండటానికి సహాయపడుతుంది. మిమ్మల్ని చురుకుగా ఉంచే రెండు ప్రాణాయామ భంగిమల గురించి తెలుసుకోండి.



**ఈ ప్రాణాయామాలు సోమరితనం నుండి బయటపడటానికి సహాయపడతాయి:**నాడిశోధన ప్రాణాయామ: ఈ ప్రాణాయామం మానసిక ఆరోగ్యాన్ని పెంపొందిస్తుంది. ఒత్తిడిని తగ్గిస్తుంది. అలాగే నాడీ వ్యవస్థను శాంతపరుస్తుంది. దీని రెగ్యులర్ అభ్యాసం అధిక రక్తపోటు, నిద్రలేమి, మైగ్రేన్, ఒత్తిడి, కోపం, మానసిక రుగ్మతల నుంచి ఉపశమనాన్ని అందిస్తుంది. అలాగే ఇది సహనం, మానసిక ప్రశాంతత, నిర్ణయం తీసుకునే సామర్థ్యం, ఏకాగ్రతను పెంపొందించడంలో సహాయపడుతుంది. ఈ ప్రాణాయామం చేయడానికి మీరు మీ వెన్నెముక నిటారుగా,. భుజాలు సడలించి పద్మాసన స్థితిలో కూర్చోండి. ఇప్పుడు మీ కుడి బొటన వేలితో మీ కుడి ముక్కు రంధ్రాన్ని మూసివేసి, ఎడమ ముక్కు రంధ్రం ద్వారా లోతైన శ్వాస తీసుకోండి. తర్వాత కుడి నాసికా రంధ్రం ద్వారా నిదానంగా శ్వాస వదలాలి. అప్పుడు మీ కుడి చేతి ఉంగరపు వేలితో మీ ఎడమ ముక్కు రంధ్రాన్ని మూసివేసి, కుడి నాసికా రంధ్రం ద్వారా లోతైన శ్వాస తీసుకోండి. అలాగే ఎడమ నాసికా రంధ్రం ద్వారా ఊపిరి పీల్చుకోండి. ఈ ప్రాణాయామం 4 నుండి 5 నిమిషాలు చేయండి. ఇది సోమరితనం నుంచి బయటపడటానికి సహాయపడుతుంది.ఈ ప్రాణాయామం శరీరంలోని టాక్సిన్స్‌ను బయటకు పంపడానికి సహాయపడుతుంది. శ్వాసను సులభతరం చేయడానికి మరియు శరీరానికి శక్తినివ్వడానికి, రక్తాన్ని శుద్ధి చేయడానికి కూడా సహాయపడుతుంది. అలాగే ఈ ప్రాణాయామం అలసటను తగ్గించి శరీరాన్ని చురుగ్గా ఉంచడంలో సహాయపడుతుంది. ఈ ప్రాణాయామం చేయడానికి పద్మాసన స్థితిలో కూర్చుని ఆపై మీకు నచ్చిన భంగిమలో మీ చేతులను మీ మోకాళ్లపై ఉంచండి. ఇప్పుడు లోతైన శ్వాస తీసుకోండి. నెమ్మదిగా ఊపిరి పీల్చుకోండి. దీన్ని కనీసం 20 నుంచి 30 సార్లు రిపీట్ చేయండి. ఈ ప్రాణాయామం మీ సోమరితనాన్ని వదిలించుకోవడానికి సహాయపడుతుంది. ఇలా క్రమం తప్పకుండా ప్రాణాయామం, యోగాభ్యాసం చేయడం వల్ల సోమరితనం తొలగిపోవడమే

# ఈ రకమైన చాక్లెట్ తింటే..

# మెదడు, గుండె ఆరోగ్యంగా పని చేస్తాయి!!



కొంత మందికి చాక్లెట్స్ అంటే చాలా ఇష్టం. చిన్న వారి నుంచి పెద్ద వారి వరకూ చాక్లెట్లను ఇష్టంగా తింటారు. కొంత మంది అయితే అదే పనిగా తింటూంటారు. కానీ ఏదైనా అతిగా అయితే అనారోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. అలాగే చాక్లెట్స్ కూడా మితంగా తినొచ్చు. కానీ మరీ ఎక్కువగా తినకూడదు. దీంతో ఎక్కువగా నోటి, దంత సమస్యలు తలెత్తుతాయి. కానీ వీటి వల్ల ఆరోగ్య ప్రయోజనాలు కూడా ఉన్నాయండోయ్.క్రమం తప్పకుండా ఒక చిన్న ముక్క డార్క్ చాక్లెట్ తింటే.. ఆరోగ్యాన్ని సొంతం చేసుకోవచ్చు. డార్క్ చాక్లెట్ లో కూడా మనకు మంచి చేసే పోషకాలు ఉన్నాయి. ఇందులో ఉండే విటమిన్లు, యాంటీ యాక్సిడెంట్లు, ఖనిజాలు శరీరానికి ఎంతో హెల్ప్ చేస్తాయి. అయితే ఈ డార్క్ చాక్లెట్ ను ఎలా తీసుకోవాలి? ఏ విధంగా తీసుకుంటే మనల్ని రక్షిస్తుందో ఇప్పుడు తెలుసుకుందాం.
**మెదడు ఆరోగ్యం:**టీ, కాఫీలతో ఇలాంటి ఆహార పదార్థాలు తీసుకుంటున్నారా.. అయితే మీకు ఈ జబ్బులు రావడం గ్యారెంటీ! డార్క్ చాక్లెట్ తినడం వల్ల జ్ఞాపక శక్తి పెరగడంతో పాటు.. మెదడు చురుకుగా పని చేస్తుంది. ఈ చాక్లెట్ లో ఉండే ఫ్లవనాయిడ్స్ మెదడు ఆరోగ్యంలో కీలక పాత్ర పోషిస్తాయి. మెదడు కణాలు దెబ్బతినకుండా చూస్తాయి.
**డయాబెటీస్ కంట్రోల్ లోకి వస్తుంది:**అదేంటి చాక్లెట్ తీపి కదా.. తింటే డయాబెటీస్ పెరుగుతుంది అని అనుకుంటున్నారా. అయితే డార్క్ చాక్లెట్ మాత్రం.. రక్తంలోని షుగర్ స్థాయిలను తగ్గిస్తుంది. అలాగే తరచూ తింటూ ఉంటే టైప్–2 డయాబెటీస్ రాకుండా బాగా వర్క్ అవుతుందని అంటున్నారు నిపుణులు. చర్మానికి రక్షణగా:డార్క్ చాక్లెట్ చర్మ రక్షణకు చాలా బాగా పని చేస్తుంది. ఇందులో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు.. స్కిన్ హెల్దీగా ఉండేలా చూస్తుంది. అలాగే డార్క్ చాక్లెట్ తినడం ఇష్టం లేని వారు ఫేస్ ప్యాక్ గా కూడా వేసుకోవచ్చు. ఇలా చేస్తే ముఖంపై ఉన్న మృత కణాలు తొలగిపోతాయి. అలాగే ఇందులో అధికంగా ఫ్లేవనాయిడ్స్ ఉంటాయి కనుక.. యూవీ కిరణాల నుంచి కూడా చర్మాన్ని రక్షిస్తుంది.
**మూడ్ ని మార్చుతుంది:**ఒక్కోసారి మనకు చాలా ఆందోళనకు గురి అవుతూ ఉంటాయి. వర్క్ టెన్షన్ లేదా ఇంట్లోని ఇబ్బందుల కారణంగా సతమతమవుతూ ఉంటాయి. మనసు చికాకుగా అనిపిస్తుంది. ఇలాంటి సమయంలో డార్క్ చాక్లెట్ తింటే తేలికగా అనిపిస్తుంది. ఈ చాక్లెట్ ఎండార్ఫిన్స్ ఉత్పత్తిని చేస్తాయి. వీటి కారణంగా వెంటనే మూడ్ మారి, యాక్టీవ్ గా అవుతారు.
**గుండె ఆరోగ్యంగా ఉంటుంది:** డార్క్ చాక్లెట్ తినడం వల్ల గుండె కూడా ఆరోగ్యంగా ఉంటుంది. ఇందులో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు రక్త ప్రసరణను మెరుగు పరుస్తుంది. దీని వల్ల రక్త పోటు వచ్చే రిస్క్ తగ్గుతుంది. అలాగే రక్త నాళాలు మెరుగ్గా పని చేస్తాయి. క్రమం తప్పకుండా డార్క్ చాక్లెట్ ను ఓ చిన్న ముక్క తింటే గుండె జబ్బులు వచ్చే అవకాశం తక్కువగా ఉంటుంది.